Bhavya Sai
PHOTO & VIDEO FILMING
Event Photo & Videography
Best Price
Photos & Videos Delivered with In 24 Hrs...
Press Events PRO in Vizag
CELL 9948511438

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

విలేఖరులు కావలెను
రాజమండ్రి, నిడదవోలు, దేవరపల్లి, నల్లజర్ల, కొయ్యలగూడెం, పోలవరం, జంగారెడ్డిగూడెం మండలాలకు విలేకరులు కావలెను.
మేనేజర్
విశాఖ సమాచారమ్
సెల్: 9100986584, 9553574250

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 171 విశాఖపట్నం, 18 ఏప్రిల్ 2025 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ప్రధాని మోదీ అమరావతి షెడ్యూల్ ఖరారు



**అమరావతి :** రాజధాని అమరావతి నిర్మాణాల పునః ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ షెడ్యూల్ ఖరారైంది. మే 2న సాయంత్రం 4 గంటలకు రాజధాని పనులను ఆయన ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమం కోసం రాష్ట్ర ప్రభుత్వం.. సచివాలయం వెనక బహిరంగ సభ వేదికను ఎంపిక చేసింది. అక్కడి నుంచే పనుల పునః ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఉమ్మడి గుంటూరు, కృష్ణా, ప్రకాశం, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి ప్రజలు హాజరయ్యేలా కార్యాచరణ రూపొందించారు. ప్రధాని పర్యటన ఏర్పాట్ల కోసం మంత్రుల కమిటీని కూడా ప్రభుత్వం నియమించింది. భద్రతా ఏర్పాట్లను ఎస్పీజీ బృందం పర్యవేక్షిస్తోంది. మరోవైపు ఈ కార్యక్రమానికి 5 లక్షల మంది హాజరవుతారనే అంచనాతో ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, పర్యటన నోడల్ అధికారి వీరపాండ్యన్ అధికారులను ఆదేశించారు. ప్రజలు, ప్రముఖులు సభా ప్రాంగణానికి చేరుకునేలా 9 రహదారులను గుర్తించామని వెల్లడించారు. ఆయా రహదారులపై ఎక్కడా వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# సమష్టి కృషితోనే సమగ్ర అభివృద్ధి

- అధికారులంతా ప్రత్యేక కృషిచేసి విశాఖను ముందంజలో నిలపాలి
- దిశా సమావేశంలో ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యేల దిశానిర్దేశం



**విశాఖపట్టణం, విశాఖ సమాచారమ్:** విద్య, వైద్య, వ్యవసాయ రంగాల అభివృద్ధికి అధికారులంతా ప్రత్యేక కృషి చేయాలని, జిల్లాను అన్ని రంగాల్లో ముందంజలో ఉంచాలని విశాఖపట్టణం ఎంపీ శ్రీభరత్ కోరారు. కలెక్టరేట్ మీటింగు హాలులో గురువారం జరిగిన దిశా (జిల్లాస్థాయి అభివృద్ధి సమన్వయ– మానటరింగ్ కమిటీ) సమావేశంలో కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు తీరుతెన్నులపై, క్షేత్రస్థాయి పరిస్థితులపై సుదీర్ఘంగా సమీక్షించారు. జిల్లాలో చేపట్టబోయే అభివృద్ధి ప్రాజెక్టులు, భవిష్యత్తు కార్యాచరణ, ఇతర అంశాలపై చర్చించారు. ముందుగా గత సమావేశంలో చర్చించిన అంశాలు తీసుకున్న చర్యలపై ఆరా తీశారు. ప్రతి ఒక్కరూ జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని, అంకితభావంతో పనిచేయాలని సూచించారు. కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అమలు చేస్తున్న పథకాల ఫలాలు ప్రజలకు చేరువయ్యేలా చర్యలు చేపట్టాలని, ...(మిగతా 2లో)

## గ్లోబల్ యంగ్ లీడర్‌గా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



దిల్లీ : వరల్డ్ ఎకనామిక్ ఫోరం గ్లోబల్ యంగ్ లీడర్ జాబితాలో టీడీపీ ఎంపీ, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకు స్థానం లభించింది. ప్రపంచవ్యాప్తంగా తమ రంగాల్లో ఉత్తమ నాయకత్వం కనబరిచిన యువ నాయకులను వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఎంపిక చేస్తుంది. ఈసారి భారత్ నుంచి ఏడుగురు ఎంపికయ్యారు. దీనిపై రామ్మోహన్ నాయుడు స్పందిస్తూ వరల్డ్ ఎకనామిక్ ఫోరం ద్వారా 'యంగ్ గ్లోబల్ లీడర్'గా ఎంపిక కావడాన్ని గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమైన, ప్రభావితమైన నిర్ణయాలు తీసుకునే స్థానంలో భారత యువత ప్రాధాన్యం పెరుగుతోందన్నారు. నిజాయితీ, నూతన ఆలోచనలతో ప్రజలకు సేవ చేయాలని ఈ గుర్తింపు మరింత గుర్తు చేస్తుందని ఆయన అన్నారు. 2014లో 26 ఏళ్ల అతి చిన్న వయసులో పార్లమెంట్ సభ్యుల్లో ఒకరిగా ...(మిగతా 2లో)

# 60 శాతం మంది నిందితులు 18 ఏళ్లలోపు వారే

### పోక్సో కేసులపై హెూంమంత్రి అనిత



**విశాఖపట్నం, విశాఖ సమాచారమ్:** ప్రేమ అనే ముసుగులో యువత బలై పోతున్నారని.. ఆవేశంలో చేసిన తప్పులకు జైలుపాలు అవుతున్నారని ఏపీ హెూంమంత్రి అనిత అన్నారు. విశాఖలో 'మహిళా రక్షణకు కలసికట్టుగా' అనే కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడారు. పోక్సో కేసుల్లో 20 శాతం మంది నిందితులు 20 ఏళ్ల లోపు వాళ్లే ఉంటున్నారన్నారు. 18 ఏళ్లలోపు వాళ్లు 60 శాతం మంది ఉంటున్నారని చెప్పారు. అన్ని విద్యాలయాల్లో పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్వీయ క్రమశిక్షణ ఒక సబ్జెక్ట్‌గా పాఠాల్లో చేర్చుతామని మంత్రి వివరించారు. "రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో 'మహిళా రక్షణకు కలసికట్టుగా' కార్యక్రమాన్ని నిర్వహిస్తాం. వంద సంవత్సరాల జీవితం కోసం యువత ఆలోచన చేయాలి. స్వీయ నియంత్రణ అందరూ అలవాటు చేసుకోవాలి. మన కోసం నిరంతరం కష్ట పడుతున్న తల్లిదండ్రుల కోసం ఒక్క క్షణం ఆలోచించాలి. యువత భవిష్యత్తును గంజాయి నాశనం చేస్తుంది. యువత.. జీవితాలను ఇబ్బందుల పాలు చేసుకోవద్దు" అని అనిత సూచించారు.

# 50 శాతం రాయితీ నెలాఖరు వరకు పొడిగింపు



### ఆస్తి, ఖాళీ జాగా పన్ను చెల్లింపుదారులకు మరో అవకాశం

### జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ హరేంధిర ప్రసాద్ వెల్లడి

**విశాఖపట్నం, విశాఖ సమాచారమ్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని గృహ యజమానులు, ఆస్తి పన్ను చెల్లింపుదారులకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి, ఖాళీ జాగా పన్నుల వడ్డీ పై 50 శాతం రాయితీ అవకాశం ఈ నెలాఖరు వరకు పొడిగించినట్లు జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 50 శాతం రాయితీ అవకాశం మార్చి 31తో ముగిసినప్పటికీ, ఆ నెలలో ప్రభుత్వ సెలవులు అధికంగా ఉన్నందున చాలా మంది తమ ఆస్తి పన్నుల చెల్లింపులను వినియోగించు కోలేకపోయారన్నారు.
...(మిగతా 2లో)

वित्त मंत्रालय
ఆర్థిక మంత్రిత్వ శాఖ
త్రైమాసిక నివేదిక
నెలవారి చెల్లింపు (క్యూఆర్ఎంపీ)
ఆర్థిక సంవత్సరం 2024-25కు సంబంధించి సగటు వార్షిక టర్నోవర్ రూ. 5 కోట్లలోపు గల చిన్నతరహా పన్ను చెల్లింపుదారులకు సులభతరమైన ముందడుగు
క్యూఆర్ఎంపీ పథకానికి అర్హులై వినియోగించుకోవాలనుకునేవారు జీఎస్టీ పోర్టల్‌లోని దిగువ అంశాలు పాటించండి (www.gst.gov.in)
ట్యాక్స్ పేయర్ల ఇంటర్ ఫేస్‌లోకి లాగిన్ అవ్వండి
Go to Services > Returns > Opt-in for quarterly return option లోకి వెళ్లండి
ఇప్పటికే క్యూఆర్ఎంపీ పథకాన్ని వినియోగిస్తున్నవారు మరలా దరఖాస్తు చేయనవసరం లేదు.
ప్రయోజనములు
ఫారం జీఎస్టీఆర్-1 & జీఎస్టీఆర్- 3బిలను త్రైమాసికంలో కేవలం ఒక్కసారి నింపడం ద్వారా జీఎస్టీ స్టేట్‌మెంట్లు/ రిటరన్‌లు దాఖలు చేయండి
ఫిక్స్‌డ్ సం విధానాన్ని వినియోగించి సౌలభ్యంగా నెలవారి పన్ను చెల్లించండి (ప్రీ-ఫిల్డ్ చలాన్) లేదా సెల్ఫ్ అసెస్‌మెంట్ విధానం (ఐటిసి అడ్జెస్ట్ చేసుకున్న తరువాత వాస్తవ పన్ను బకాయి) ని త్రైమాసికంలోని మొదటి రెండు నెలల్లోగా చెల్లించండి
సులభంగా పథకాన్ని ఎంపిక చేసుకోండి
ఫ్లెక్సిబుల్ ఇన్‌వాయిస్ ఫర్నిషింగ్ ఫెసిలిటీ (ఐఎఫ్ఎఫ్ఎఫ్) యొక్క సౌలభ్యాన్ని ఆనందించండి
త్రైమాసికంలో ఒక్కసారి ఐటిసి మరియు పన్ను ఒక్కసారి సెల్ఫ్ అసెస్‌మెంట్
ఆ.సం. 2025-26 యొక్క క్యూ1 ఎంపిక చేసుకునేందుకు క్యూఆర్ఎంపి పథకంలో చివరి తేది
30 ఏప్రిల్, 2025
అర్హత కలిగి రిజిస్టర్ చేసుకున్న వ్యక్తి ఏ త్రైమాసికంలోనైనా రెండవ నెల యొక్క మొదటి రోజు గడచిన త్రైమాసికం యొక్క చివరి రోజు త్రైమాసికం యొక్క చివరి రోజు ఎంపిక చేసుకొనవచ్చును
క్యూఆర్ఎంపీ పథకంపై మరిన్ని వివరములకు స్కాన్ చేయండి
మరిన్ని వివరముల కొరకు నోటిఫికేషన్ నెంబర్ Circular No. 143/13/2020-GST all dated 10.11.2020 పరిశీలించండి
జీఎస్టీ రిటర్న్ దాఖలు : ఇది వేగవంతం, సులభం మరియు సరళతరం
సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ మరియు కస్టమ్స్
@cbicindia @cbic_india @cbicindia @CBICINDIA CBIC India
CBC 15502/13/0002/2526

# సమష్టి కృషితోనే సమగ్ర అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్యాలు నిర్దేశించుకొని వాటి సాధన కోసం ప్రత్యేక కృషి చేయాలని సూచించారు. దిశా సమావేశపు అజెండాను, జిల్లాలో అమలు చేస్తున్న కేంద్ర పథకాలు, వాటి తాజా పరిస్థితిని ముందుగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ వివరించారు.

**రోడ్లు తవ్విన వెంటనే పూడ్చాలి**

వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం తవ్విన రోడ్లను వెనువెంటనే పూడ్చాలని, ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను ఎంపీ ఆదేశించారు. భూ గర్భ విద్యుత్, తాగునీటి పైపులైన్ల పనుల నిమిత్తం చాలా చోట్ల రోడ్లను తవ్వేస్తున్నారని వాటి వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యేలు గణబాబు, పంచకర్ల రమేశ్ బాబు ప్రస్తావించగా ఎంపీ స్పందించారు. నిర్దేశించిన పనులు అయిపోయిన వెంటనే రోడ్లను పూడ్చాలని, కొత్తగా వేసిన రోడ్లను తవ్వకుండా ప్రణాళికాయుత చర్యలు చేపట్టాలని సూచించారు. రోడ్లు తవ్వే పనులు చేపట్టేలా ఉంటే ముందుగా వివిధ విభాగాల అధికారులతో సంప్రదించాలని హితవు పలికారు. అలాగే మేఘాద్రిగెడ్డ రిజ్వారయర్ గేట్ల అభివృద్ధికి జీవీఎంసీ నిధుల వినియోగంపై చర్చించిన ఎంపీ పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. జిల్లాలో డ్రెయిన్లు, మురుగునీటి కాలువల పరిస్థితిపై కూడా నివేదిక ఇవ్వాలని జీవీఎంసీ అధికారులకు చెప్పారు. రాజీవ్ గృహకల్ప నివాసాలను వినియోగంలోకి తీసుకురావాలని, మరమ్మతు చర్యలు చేపట్టి అర్హులైన వారికి ఇవ్వాలని, ఇప్పటికే ఇళ్లు మంజూరు అయ్యి వినియోగించుకోని వారికి నోటీసులు జారీ చేయాలని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సూచించారు. ఉత్తర నియోజకవర్గ పరిధిలోని కప్పరాడ పాఠశాలను హైస్కూల్ గా ఉన్నతీకరించాలని ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ప్రస్తావించగా.. విద్యా శాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎంపీ ఆదేశించారు. తప్పుడు పత్రాలు సమర్పించే వారికి, అనర్హులకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వరాదని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు సూచించారు.

**యువతకు నైపుణ్య శిక్షణ**

పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా అధికారులు కృషి చేయాలని, నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ అందజేయాలని జిల్లా ప్రజాప్రతినిధులు సూచించారు. పీఎంఈజీపీ ద్వారా ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా ఉద్యోగులకు నైపుణ్య శిక్షణ అందజేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని పేర్కొన్నారు. క్రీడా రంగ అభివృద్ధిలో భాగంగా జిల్లాలోని గుర్తించిన క్రీడా మైదానాలను, స్టేడియంలను అభివృద్ధి చేయాలని ఎంపీ సూచించారు. సమ్మర్ క్యాంప్ లు నిర్వహించాలన్నారు. వ్యవసాయ రంగంలో వినూత్న చర్యలు చేపట్టాలని, ఉద్యాన, సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయ విధానాలను ప్రోత్సహించాలని, ఉత్పాదకత పెరిగేలా కృషి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. టిడ్కో, హుద్ హుద్, రాజీవ్ గృహ కల్ప, పీఎం ఆవాస్ యోజన తదితర పథకాల కింద ఇళ్ల నిర్మాణాల ప్రక్రియలను వేగవంతం చేయాలని, లబ్ధిదారులకు త్వరితగతిన అందజేయాలని సూచించారు. జాతీయ రహదారులను అభివృద్ధి చేయాలని, గాజువాక నుంచి లంకెలపాలెం వరకు సర్వీస్ రోడ్డు వేయాలని పల్లా విజ్ఞప్తి మేరకు సంబంధిత అధికారులను ఎంపీ ఆదేశించారు. సమావేశంలో జిల్లా ఎమ్మెల్యేలతో పాటు, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# వాట్సాప్ ద్వారా అన్ని ప్రభుత్వ సేవలు

## వాట్సాప్ గవర్నెన్స్‌పై కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎంపీ, కలెక్టర్

**విశాఖపట్టణం, విశాఖ సమాచారమ్:** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అందుబాటులోకి తీసుకొచ్చిన 9552300009 వాట్సాప్ నంబర్ ద్వారా అన్ని రకాల ప్రభుత్వ సేవలు సులభంగా పొందవచ్చని విశాఖ ఎంపీ శ్రీభరత్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ఆవశ్యకతను అందరూ తెలుసుకోవాలని, సులభతర రీతిలో సేవలు పొందాలని సూచించారు. హాయ్ అని మెసేజ్ చేయటం ద్వారా ప్రజలు తమకు కావాల్సిన సేవను ఎంపిక చేసుకోవచ్చన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మన మిత్ర పేరుతో అందుబాటులోకి తీసుకొచ్చిన వాట్సాప్ గవర్నెన్స్ కు సంబంధించిన కరపత్రాన్ని గురువారం కలెక్టరేట్లో ఎమ్మెల్యే పల్లా, ఇతర అధికారులతో కలిసి వారు ఆవిష్కరించారు.




# నేను చెప్పినా వినకుండా పార్టీ మారాడు

## వంశీరెడ్డి జనసేనలో చేరికపై నాగిరెడ్డి స్పందన



**విశాఖపట్నం : విశాఖ సమాచారమ్:** తండ్రిగా నా మాటకు విలువ ఇవ్వకుండా నా కుమారుడు, వైసీపీ నుంచి గెలిచిన కార్పొరేటర్ వంశీరెడ్డి వేరే పార్టీలోకి వెళ్ళాడని మాజీ ఎమ్మెల్యే నాగిరెడ్డి అన్నారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ, నా విజ్ఞప్తిని తోసిపుచ్చి వేరే పార్టీలోకి వెళ్ళాడని, బాధ్యతగా ఉండాల్సిన పెద్ద కొడుకే ఇలా చేస్తాడని అనుకోలేదని ఆవేదన వ్యక్తంచేశారు. నేను మాత్రం వైసీపీలోనే కొనసాగుతానని స్పష్టంచేశారు.

# ఆర్థికంగా కుప్పకూలుతున్న హమాస్



**గాజా:** గాజాకు చెందిన మిలిటెంట్ సంస్థ హమాస్ నిధులలేమితో కటకటలాడుతోంది. కనీసం సంస్థలోని సభ్యులకు కూడా చెల్లింపులు చేయలేని స్థితికి జారిపోయింది. ఈ పరిస్థితిని అరబ్ ఇంటెలిజెన్స్ వర్గాలు గ్రహించాయట. ఈ విషయాన్ని గురువారం వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనంలో పేర్కొంది. గాజాలోకి వెళ్లే మానవీయ సాయంలో ఇజ్రాయెల్ భారీగా కోత విధించడంతో.. హమాస్ దోచుకొని విక్రయించుకోవడానికి అవకాశం లేకుండా పోయిందని ఆ పత్రిక పేర్కొంది. దీంతో పాటు ఆ సంస్థలో నిధుల పంపిణీకి బాధ్యత వహించేవారిని గుర్తించి మరీ ఇజ్రాయెల్ దళాలు అంతం చేస్తున్నాయి. హమాస్ గాజాకు చేరే మానవీయ సాయాన్ని పక్కదారి పట్టించడం, స్థానిక వ్యాపారులు, ప్రజలపై పన్నులు విధించడం వంటి చేసి సొమ్మును పోగేసేవి. విదేశీ నగదుతో బయట మానవీయ సాయం కొనుగోలు చేసి గాజాలో అత్యధిక ధరలకు విక్రయించి లాభపడేది. జనవరిలో కాల్పుల విరమణ వేళ గాజాలోకి మానవీయ సాయం, నిధుల పంపిణీ పెరిగింది.. కానీ, మార్చి నాటికి వీటిని బాగా తగ్గించారు. దీంతో హమాస్ శ్రేణులకు అందే సొమ్ముల్లో కూడా భారీగా కోతపడింది. వాస్తవానికి ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం మొదలు కావడానికి ముందు ప్రతినెలా దాదాపు 15 మిలియన్ డాలర్లు ఖతార్ నుంచి లభించేవి. దీంతోపాటు ఏటా 500 మిలియన్ డాలర్లు ప్రపంచ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి నిధుల రూపంలో వచ్చేవి. గాజాలో పోరు మొదలయ్యాక నిధుల రాక బాగా కష్టతరంగా మారిపోయింది. అమెరికా ఆంక్షలు కూడా దీనికి కారణంగా నిలిచాయి. యుద్ధం ప్రారంభంలో బ్యాంక్ ఆఫ్ పాలస్తీనా శాఖల నుంచి 180 మిలియన్ డాలర్లు తీసుకొన్నట్లు అక్కడి అధికారులు చెబుతున్నారు.

# గ్లోబల్ యంగ్ లీడర్‌గా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న రామ్మోహన్ నాయుడు.. 2024 నుంచి ప్రధాని నరేంద్ర మోదీ మంత్రివర్గంలో క్యాబినెట్ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయన నాయకత్వంలో పౌర విమానయాన శాఖ కొత్త పుంతలు తొక్కుతోంది. విమానాశ్రయాల్లో మౌలిక సదుపాయాల కల్పన నుంచి.. దేశంలోని వివిధ మారుమూల ప్రాంతాలకు వైమానిక సేవలను అభివృద్ధి చేసేందుకు ఆయన ఎంతో కృషి చేస్తున్నారు.

**తెలుగువారికి గర్వకారణం: చంద్రబాబు**

యంగ్ గ్లోబల్ లీడర్‌గా ఎంపికైన రామ్మోహన్ నాయుడుకి సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక గుర్తింపు దేశానికి, ముఖ్యంగా తెలుగువారికి గర్వకారణమన్నారు. ప్రజాసేవలో రామ్మోహన్ అంకితభావం.. యువతకు స్ఫూర్తినిస్తూనే ఉంటుందన్నారు. రామ్మోహన్ యంగ్ గ్లోబల్ లీడర్‌గా ఎంపిక కావడం ఏపీకి, భారత్‌కు గర్వకారణమని మంత్రి లోకేశ్ అన్నారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నుంచి ప్రేరణ పొందడం సంతోషంగా ఉందన్నారు. మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

# ప్రొద్దుటూరులో 18కేజీల బంగారు ఆభరణాలు పట్టివేత

(మొదటి పేజీ తరువాయి)

గురువారం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. తనిఖీల్లో భాగంగా ప్రొద్దుటూరు నుంచి తాడిపత్రి వైపునకు వెళ్తున్న కారును తనిఖీ చేయగా.. అందులో బంగారు అభరణాలను పోలీసులు గుర్తించారు. ఆభరణాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు వాటిని పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఆదాయపన్ను శాఖ, రెవెన్యూ అధికారుల సమక్షంలో వాటి విలువను లెక్కించారు. అవన్నీ హైదరాబాద్‌లోని ఓ బంగారం దుకాణానికి చెందినవిగా గుర్తించారు. బంగారు ఆభరణాలతో పాటు లభించిన బిల్లులపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

# దాల్మియా సిమెంట్స్ ఆస్తులను అటాచ్ చేసిన ఈడీ

(మొదటి పేజీ తరువాయి)

చేసుకున్నాయని సీబీఐ గతంలోనే ఆరోపించింది. జగన్‌తో కలిసి దాల్మియా సిమెంట్స్ అక్రమంగా సున్నపురాయి గనుల లీజులు పొందినట్లు సీబీఐ 2013లో ఛార్జిషీట్ దాఖలు చేసింది. తద్వారా జగన్ సుమారు రూ.150 కోట్ల మేర అక్రమంగా లబ్ధి పొందినట్లు అందులో పేర్కొంది. రఘురామ్ సిమెంట్స్‌లో రూ.95 కోట్ల విలువైన షేర్లు, రూ.55 కోట్లు హవాలా రూపంలో దాల్మియా సిమెంట్స్ ఇచ్చినట్లు అభియోగం మోపింది. సీబీఐ ఛార్జ్ షీట్ ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో ఈడీ దర్యాప్తు చేపట్టింది. తాజాగా రూ.793 కోట్ల విలువైన అస్తులను అటాచ్ చేసింది.

# ఏపీలో ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ జారీ

(మొదటి పేజీ తరువాయి)

ఆర్డినెన్స్‌కు ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. 59 షెడ్యూల్ ఉప కులాలలను వెనుకబాటుతనం, సామాజిక సమైక్యత ఆధారంగా మూడు సముదాయాలు విభజించారు. మొదటి గ్రూప్‌లో 12 ఉప కులాలకు 1 శాతం రిజర్వేషన్, రెండో గ్రూప్‌లో 18 ఉప కులాలకు 6.5 శాతం రిజర్వేషన్, మూడో గ్రూప్‌లో 29 ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్ కేటాయించారు. ఏక సభ్య కమిషన్ నివేదిక, సుప్రీం కోర్టు తీర్పు ఆధారంగా ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది. రిజర్వేషన్లకు 200 పాయింట్ల రోస్టర్ వ్యవస్థను ప్రభుత్వం అమలు చేస్తుంది. 1 నుంచి 100 వరకు ఒక సైకిల్, 101 నుంచి 200 వరకు రెండో సైకిల్ అమలు చేయనున్నారు.

# టారిఫ్‌ల ఆదాయం చాలు..

(మొదటి పేజీ తరువాయి)

విధిస్తున్న పన్నులతో రోజుకు రెండు నుంచి మూడు బిలియన్ డాలర్ల ఆదాయం లభిస్తుంది. గతంలో ఎన్నడూ ఇంత మొత్తం రాలేదు" అని వ్యాఖ్యానించారు. అంతేకాదు.. వ్యాపారాలు దెబ్బతినకుండా తాత్కాలికంగా సుంకాలకు విరామం ప్రకటించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం తాను విధిస్తున్న సుంకాలను గ్రేట్ డిప్రెషన్ సమయంతో పోల్చడాన్ని ట్రంప్ కొట్టిపారేశారు. సుంకాల అమలుకు ముందే ఆ పరిస్థితి నెలకొందన్నారు. అమెరికా క్రిమినల్ జస్టిస్‌లో మార్పుల అంశంపై ట్రంప్ స్పందిస్తూ..ఎల్ సాల్వడార్ ప్రెసిడెంట్ నయిబ్ అనుసరిస్తున్న భద్రతా చర్యలను అభినందించారు. భారీ జైళ్లను నిర్మించడాన్ని మెచ్చుకొన్నారు. అంతేకాదు.. బైడెన్ సమయంలో దేశంలోకి అనుమతించిన నేరగాళ్లను వాటిలోకి పంపిస్తామన్నారు.

# 50 శాతం రాయితీ నెలాఖరు వరకు పొడిగింపు

(మొదటి పేజీ తరువాయి)

వారి కోసం మరో అవకాశాన్ని కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి, ఖాళీ జాగా పన్నులపై 50 శాతం వడ్డీ రాయితీని ఈ నెలాఖరు వరకు చెల్లించుకునేందుకు పొడిగించిందని, ఈ సదవకాశాన్ని ఆస్తి, ఖాళీ జాగా పన్నుదారులు వినియోగించుకోవాలని కోరారు. అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి అంటే 01-04-2025 నుండి 31-03-2026 వరకు ఆస్తి, ఖాళీ జాగా పన్నులు ఏక మొత్తంలో ఈ నెలాఖరు లోగా చెల్లిస్తే ఆస్తి పన్నుపై 5 శాతం రాయితీని ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. నగర ప్రజల సౌకర్యం కోసం ప్రతి వార్డు సచివాలయ పరిధిలోని ఇంటి యజమానులు వారి గృహం వద్దకు వచ్చే సచివాలయ కార్యదర్శిని సంప్రదించి ఆస్తి పన్ను బకాయిలను డెబిట్, క్రెడిట్ కార్డు, యూపీఐ ద్వారా చెల్లించవచ్చని లేదా జీవీఎంసీ ప్రధాన కార్యాలయం, అన్ని జోనల్ కార్యాలయాల సౌకర్యం కేంద్రాలలో గాని, ఐ.డి.బి.ఐ సిరిపురం, ఐ.సి.ఐ.సి.ఐ ద్వారకా నగర్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ మధురవాడ, యాక్సిస్ బ్యాంక్ రామ్ నగర్ బ్రాంచీలలో చెల్లించవచ్చినని జీవీఎంసీ ఇన్చార్జ్ కమిషనర్ తెలిపారు.

# పేదలకు నాణ్యమైన విద్య, ఉద్యోగాల కల్పనే ధ్యేయం



(మొదటి పేజీ తరువాయి)

ఇన్ ఛార్జ్ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. గురువారం విశాఖపట్నంలోని ద్వారకా నగర్ లో ఉచిత డీఎస్సీ శిక్షణా కేంద్రం, మధురవాడలో కళాశాల ఎస్సీ వసతి గృహాన్ని ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావుతో కలిసి మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా డీఎస్సీ శిక్షణ కేంద్రంలో క్లాస్ రూమ్ లో విద్యార్థులతో పాటు కూర్చుని సిబ్బంది బోధనా తీరును మంత్రి పరిశీలించారు. అభ్యర్థుల సమస్యలు, శిక్షణ కేంద్రంలో అందుతున్న సౌకర్యాలు అడిగి తెలుసుకున్న అనంతరం అభ్యర్థులకు ఉచిత మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఉద్యోగాల కల్పనకు మా ప్రభుత్వం కృషి చేస్తోంది. రాష్ట్రంలో 3,400 మంది పేద విద్యార్థులకు ఉచితంగా డీఎస్సి శిక్షణ ఇస్తున్నాం. రాష్ట్రంలో గురుకులాల్లో నీట్ శిక్షణ కేంద్రాలు ప్రస్తుతం మూడే ఉన్నాయి వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచనతో 3 నుంచి 10 కి పెంచుతున్నాం. ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాక్ పోస్టులు త్వరలో భర్తీ చేస్తాం. కూటమి ప్రభుత్వం పది నెలల కాలంలోనే రూ. 300 కోట్లతో కొత్త ఎస్సీ హాస్టళ్ల నిర్మాణం, గురుకులాలు, వసతి గృహాల్లో మరమ్మతులు చేయించి విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం. వచ్చే విద్యా సంవత్సరం నుంచి సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో విద్యార్థులకు నాణ్యమైన బియ్యంతో భోజనం పెడతామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని, అందుకోసం తెలుగువారి పర్వదినమైన ఉగాది నాడు పి 4 కి శ్రీకారం చుట్టారు. పి 4 ద్వారానే పేదరిక నిర్మూలన సాధ్యమని మంత్రి అన్నారు. అనంతరం విశాఖ ఎంవిపి కాలనీలోని సాంఘిక సంక్షేమ జిల్లా కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

# జీవీఎంసీ మేయర్ పీఠంపై కూటమి కుట్రలు

## కలెక్టర్‌ను కలిసిన వైసిపి బృందం



**విశాఖపట్నం, విశాఖ సమాచారం:** జీవీఎంసీ మేయర్‌పై అవిశ్వాసం తీర్మానంపై జరిగే ఓటింగ్‌లో పారదర్శకత పాటించాలని వైఎస్సార్‌సీపీ బృందం కలెక్టర్‌ను కోరింది. కూటమి ప్రలోభాలతో మేయర్ పీఠం దక్కించుకునేందుకు ప్రయత్నం చేస్తోందని ఆ పార్టీ నేతలు అన్నారు. జీవీఎంసీ పరిసరాల్లోకి కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియో తప్ప ఇతరులకు అనుమతి ఇవ్వొద్దని కలెక్టర్‌ను కోరారు. ఈ సందర్భంగా వైసీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ.. జీవీఎంసీ మేయర్‌పై అవిశ్వాసం ఇచ్చిన నేపథ్యంలో అనేక అనుమానాలు ఉన్నాయని.. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఓటింగ్ జరిగే సమయంలో మీడియాను అనుమతించాలని కలెక్టర్‌ను కోరాం. ఓటింగ్ రోజు సభ్యులను తప్ప మిగతా వారిని అనుమతించకూడదు. అవిశ్వాసం తీర్మానం వీగిపోడానికి కావాల్సిన బలం మాకు ఉంది" అని చెప్పారు. "విప్ జారీ చేసేందుకు మా పార్టీ అధ్యక్షుడు నిర్ణయించారు. రేపు మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్‌కుమార్ విప్ జారీ చేస్తారు. విప్ ప్రకారం మా సభ్యులు నడుచుకోవాలి. విప్‌కు వ్యతిరేకంగా వ్యవహారిస్తే వారిపై చర్యలు తీసుకుంటాం" అమర్‌నాథ్ పేర్కొన్నారు.

# 'వక్ఫ్' చట్టబద్ధతపై విచారణ మే 5కు వాయిదా

- వారం గడువు కోరిన కేంద్రం..
- సరే అన్న సుప్రీం కోర్టు



**దిల్లీ:** వక్ఫ్ (సవరణ) చట్టం-2025 రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ దాఖలైన 72 పిటిషన్లపై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా వక్ఫ్‌పై సమాధానం ఇచ్చేందుకు కేంద్రం వారం గడువు కోరగా.. న్యాయస్థానం అందుకు అంగీకరించింది. తదుపరి విచారణ వరకు వక్ఫ్ ఆస్తులను డీనోటీఫై చేయబోమని కేంద్రం తెలిపింది. అయితే, అప్పటివరకు వక్ఫ్ కౌన్సిల్‌లో ముస్లిమేతరులను సభ్యులుగా నియమించవద్దని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. తదుపరి విచారణను సుప్రీంకోర్టు మే 5కు వాయిదా వేసింది. ఇవే పిటిషన్లపై బుధవారం సుప్రీంకోర్టులో వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా వక్ఫ్‌గా న్యాయస్థానాలు ప్రకటించిన ఆస్తులను ప్రస్తుతానికి వక్ఫ్ జాబితా నుంచి తొలగించకూడదని కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ప్రతిపాదించింది. వక్ఫ్ బోర్డులు, కేంద్ర వక్ఫ్ మండలిలో.. ఎక్స్-అఫీషియో సభ్యులు మినహా మిగతా సభ్యులంతా కచ్చితంగా ముస్లింలే అయ్యుండాలనీ సూచించింది. మతంతో సంబంధం లేకుండా ఎక్స్-అఫీషియో సభ్యులను నియమించొచ్చని పేర్కొంది. ఈ మేరకు వక్ఫ్(సవరణ) చట్టంలోని కొన్ని కీలక నిబంధనలపై స్టే విధించేందుకు ప్రతిపాదనలు చేసింది.

# టీటీడీ గోశాలలో 191 గోవులు మృతి

(మొదటి పేజీ తరువాయి)

వరకు 191 ఆవులు మృతి చెందినట్లు పేర్కొన్నారు. జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలల్లో మొత్తం 45 ఆవులు చనిపోయినట్లు స్పష్టం చేశారు. ఇక సెప్టెంబర్ 2024 లో 21 ఆవులు మరణించినట్లు నిర్ధారణ చేశారు. వైసీపీ అధికారంలో ఉన్న ఏప్రిల్ లో 17, మేలో 18 ఆవులు మృతి చెందినట్లు తెలిపారు. మూడు నెలల్లో వందకు పైగా ఆవులు చనిపోయినట్లు భూమన ఆరోపించడంతో రాద్ధాంతం మొదల్కెంది. 10 నెలల్లో 170 కి పైగా ఆవులు చనిపోయాయని బుధవారం చెప్పుకొచ్చిన భూమన కరుణాకర్ రెడ్డి.. టీడీపీపై విమర్శలు చేశారు.

**తిరుపతిలో హై టెన్షన్**

టీటీడీ ఎస్వీ గోశాలలో మూడు నెలల్లో 100కు పైగా ఆవులు చనిపోయాయని టీటీడీ మాజీ చైర్మన్, వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపించిన క్రమంలో ఆయన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. గోవుల మరణించాయనే ఆరోపణలను సీరియస్‌గా తీసుకున్న కూటమి ప్రభుత్వం భూమన టీటీడీ ఎస్వీ గోశాలను సందర్శించాలని స్పష్టం చేసింది. ఈ క్రమంలో కూటమి నేతలు భూమన గోశాలకు రావాలని డిమాండ్ చేస్తున్నారు. టీటీడీ గోశాలలో ఆవుల మృతిపై కూటమి, వైసీపీ నేతల సవాళ్లు ప్రతిసవాళ్లతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. తాజాగా టీడీపీ ఎమ్మెల్యేలు బొజ్జల సుధీర్, పులివర్తి నాని సహా పలువురు భూమన కరుణాకర్ రెడ్డికి ఫోన్ చేశారు. ఈ క్రమంలో అసత్య ఆరోపణలు సరికాదని, పోలీసుల సూచనల మేరకు ఐదుగురితో టీటీడీ ఎస్వీ గోశాలకు రావాలని కోరారు. ఎమ్మెల్యేల విజ్ఞప్తికి స్పందించిన భూమన.. తాను వస్తున్నట్లు బదులిచ్చారు. ఈ క్రమంలో తనకు భద్రత కల్పించాలని కోరారు. దీంతో గోశాల వద్ద పోలీసులు భారీగా మోహరించారు. అయితే గోశాల వద్దకు వచ్చిన వైసీపీ ఎంపీ గురుమూర్తికి టీడీపీ ఎమ్మెల్యేల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. భూమన ఎందుకు రాలేదంటూ పలువురు టీడీపీ ఎమ్మెల్యేలు ప్రశ్నించారు.

# మాంటిస్సోరి హైస్కూల్లో యూనివర్సిటీ డే సెలబ్రేషన్స్



**తాళ్లపూడి, (విశాఖ సమాచారమ్):-** తాళ్లపూడి మండలం లో మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో యూనివర్సిటీ డే అత్యంత ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన పలువురు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు చదువుపై శ్రద్ధ సాధించి ఉత్తమ ఫలితాలు పొంది భవిష్యత్తును బంగారు బాటగా దిద్దుకోవాలని అన్నారు. అంతేకాకుండా ప్రస్తుత కాలంలో సెల్ఫోన్ వాడకం ఎక్కువగా ఉన్న కారణంగా వాటికి దూరంగా ఉండాలని సూచించారు. చిన్నారుల ఆటపాటలు జానపద నృత్యాలు, వివిధ దేశభక్తి గీతాలతో అలరించారు. విద్యార్థులకు చదువుతో పాటు ఆటల పాటలలో పాల్గొంటే ఉత్సాహంగా ఉంటారని అన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులతో స్నేహంగా భావంగా ఉంటూ ప్రేమపూర్వకంగా ఉండాలని ప్రిన్సిపాల్ వి.వి అవినాష్ అన్నారు.

# వడ్డాది లో భూములు రీ సర్వే సమస్య పరిష్కరించాలి

## ఆత్మ హత్యలే శరణ్యం స్థానిక ప్రజలు ఆవేదన

**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):-** మండలంలోని మేజర్ పంచాయితీ వడ్డాది లో రీ సర్వే చేయని కారణంగా గ్రామంలో సుమారు 300 ఏకరాలు పైగా చాలా భూములు ఈనాము భూములు గా రెవెన్యూ రికార్డ్స్ లో ఉండిపోయాయని రీ సర్వే చేయని కారణంగా భూములు అమ్మకాలు, కొనుగోళ్లు నిలిచిపోయాయని దీని వలన పిల్లలు పెళ్లిళ్లు, ఇతర ఆర్థిక కార్యక్రమాలు నిలిచిపోయాయని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు చాలా మంది పక్కా జీరాయితీ భూములు కూడా ఈనాము భూములు గా నమోదు అవ్వడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలే కాకుండా రిజిస్ట్రేషన్ ఆగి పోవడం వల్ల ప్రభుత్వం ఆదాయం కూడా పడిపోయిందని మండల తహసీల్దార్, ఆర్డీఓ, జిల్లా రెవెన్యూ అధికారులు స్పందించి భూములు రీ సర్వే సమస్య పరిష్క రించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఈ సమస్య పరిష్కరించకపోతే ఆత్మ హత్యలే శరణ్యం అని ప్రజలు అంటున్నారని స్థానిక ఎలిశెట్టి ఈశ్వరరావు అన్నారు.

# కేజీహెచ్‌కు నవజాత శిశువు పరికరాలు వితరణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** కే.జీ.హెచ్ పిల్లల వైద్య విభాగం కు ఎక్స్ట్రా మైల్ ఫౌండేషన్ వారు , బజాజ్ ఎలాక్ట్రానిక్స్ వారు కలిసి సుమారు నాలుగు లక్షల రూపాయల విలువ కలిగిన నవజాతి శిశువుల వైద్య పరికరాలు కే.జీ.హెచ్ సూపరింటెండెంట్ శివానాంద్ ద్వారా అందజేసారు.

ఎక్స్ట్రా మైల్ ఫౌండేషన్, తరపున, ఆంధ్రమెడికల్ కాలేజి పూర్వ విద్యార్థి ప్రముఖ నియోనాటలిజిస్ట్ సతీష్ గారు, మాట్లాడుతూ ఈ పరికరాలు నవజాత శిశువులకు ముఖ్యంగా వెంటిలేటర్ అవసరమైన శిశువులకు ఎంతో సహాయకారి గా ఉంటాయన్నారు.

ఎక్స్ట్రా మైల్ ఫౌండేషన్ కార్యదర్శి నటాష గారు కే.జీ.హెచ్ పిల్లల విభాగం మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈ పరికారాలు అందజేయడం జరిగిందన్నారు .

కే.జీ.హెచ్ సూపరింటెండెంట్ శ్రీ శివానంద్ గారు మాట్లాడుతూ, ఇప్పటి వరకు ఏడాది లో ఎక్స్ట్రా మైల్ ఫౌండేషన్ వారు మన పిల్లల వార్డు విభాగానికి తొమ్మిది లక్షల రూపాయల పరికారాలు అందజేసారని, ఈ పరికరాలు ఎంతో విలువైనవి, అమూల్యమైనవనీ, వీటితో ఎన్నో శిశుమరణాలు నివారించవచ్చని తెలిపారు. ఈ సందర్భం గా ఎక్స్ట్రా మైల్ ఫౌండేషన్ కు ముఖ్యంగా నటాష గారికి, డా సత్యవాణి గారి కి ,బజాజ్ ఎలాక్ట్రానిక్స్ వారికి, డా: సతీష్ కుమార్ గారి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పీడియాట్రిక్ హెచ్ ఓ డీ డా బీ ఎస్ చక్రవర్తి, ప్రొఫెసర్ డా: రత్నకుమారి, అసోసియట్ ప్రొఫెసర్ డా సత్యకుమారి పాల్గొన్నారు.

# జీవీఎంసీ మేయర్ పై ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం సమావేశంపై కలెక్టర్ సమీక్ష



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** ఏప్రిల్ 19న శనివారం జీవీఎంసీ మేయర్ పై ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానానికి సంబంధించి నిర్వహించుచున్న కార్పొరేషన్ సమావేశంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై నియమించబడ్డ రో అధికారులు, ఐడెంటిఫికేషన్ అధికారులకు తగు సూచనలపై విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ గురువారం జీవీఎంసీ అధికారులతో జీవీఎంసీ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పై ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై ఏప్రిల్ 19న జరుగబోవు జివిఎంసి కౌన్సిల్ సమావేశంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై నియమించబడిన రో అధికారులు మరియు ఐడెంటిఫికేషన్ అధికారులకు విశాఖ జిల్లా కలెక్టర్ సంబంధించిన సూచనలను చేశారు. కౌన్సిల్ సమావేశానికి హాజరవుతున్న ఎక్స్ అఫీషియో మెంబర్ మరియు వార్డు మెంబర్లకు కౌన్సిల్ హాల్ ప్రాగణంలోనికి ప్రవేశించిన పిదప తమ తమ మొబైల్ ఫోన్ లను ఫ్లైట్ మోడ్ లో పెట్టుకోవలసినదిగా సూచించామని, ఎక్స్ అఫీషియో మెంబర్ మరియు వార్డ్ మెంబర్ల తో పాటు ఇతరులను ఎవరిని కూడా కౌన్సిల్ హాల్ ప్రాంగణంలోనికి అనుమతించబడదని మరియు వార్డు మెంబర్లు తమ ఐడెంటి కార్డు తో హాజరు కాగలరని కోరడమైనదని కలెక్టర్ తెలిపారు.

# మెగా ఆస్ట్రాలజీ సెమినార్‌కు సింహాచలం వేదిక




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** హైదరాబాద్‌కు చెందిన ఎస్ఎస్ లైవ్ ఆస్ట్రో ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఏప్రిల్ 20న విశాఖపట్నం సింహాచలంలో మెగా ఆస్ట్రాలజీ సెమినార్ నిర్వహించనున్నారు. ఈ మేరకు సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ నరసింహ స్వామి, ఏరియా కోఆర్డినేటర్ డాక్టర్ అరుణ్ మహేష్, ఎస్.ఏ.ఎస్. కామేశ్వరరావు వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు.

సెమినార్ ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్నదిగా పేర్కొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కేంద్రమంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు హాజరై జ్యోతి ప్రజ్వలన చేస్తారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మ్యారేజ్ క్యాపబిలిటీ, జ్యోతిష శాస్త్రంలోని యోగాలు, దోషాలు, వాటి పరిహారాలపై ప్రముఖ జ్యోతిష్య పండితులు డాక్టర్ పి. అరుణ్ మహేష్, డాక్టర్ కృష్ణమూర్తి, ఎం. శేషారావు, వీ. రమణారావు, ఎస్. కామేశ్వరరావు ప్రసంగించనున్నారు.

అలాగే, ఈ సెమినార్‌లో జ్యోతిష శాస్త్రంలో వివిధ కోర్సుల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్లు, గౌరవనీయులైన జ్యోతిషులు, వాస్తు నిపుణులు, అర్చకులకు సంస్థ తరఫున పురస్కారాలు అందించనున్నట్లు వారు తెలిపారు. జ్యోతిష శాస్త్రంలో డాక్టరేట్ పూర్తిచేసిన వారికి పీహెచ్‌డీ పట్టాలు కూడా ప్రదానం చేయనున్నారు.

సెమినార్‌లో పాల్గొనదలచినవారు ఏరియా కోఆర్డినేటర్ డాక్టర్ అరుణ్ మహేష్‌ను 72819 13456 నంబరులో సంప్రదించవచ్చని నిర్వాహకులు సూచించారు.

# డివిజినల్ స్థాయి లో ప్రతి 3 నెలలకు విజిలెన్సు అండ్ మానిటరింగ్ సమావేశం నిర్వహించాలి

- ఎస్.సి., ఎస్.టి అట్రాసిటి చట్టం పై అవగాహన కలిగించాలి
- జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్




**విజయనగరం, (విశాఖ సమాచారమ్):-** షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల దాడుల పై నిర్వహించే విజిలెన్సు అండ్ మానిటరింగ్ కమిటీ సమేవేశం ప్రతి రెవిన్యూ డివిజన్ లో ప్రతి 3 నెలలకు ఒక సారి తప్పనిసరిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్ తెలిపారు. సమావేశం నిర్వహించిన అనంతరం సమేవేశపు మినిట్స్ ను జిల్లా కలెక్టర్ కు పంపాలని, అక్కడి సమావేశం లోని అంశాల పై జిల్లా స్థాయి విజిలెన్సు అండ్ మోనిటరింగ్ కమిటీ సమావేశం లో చర్చించడం జరుగుతుందని తెలిపారు. గురువారం కలెక్టరేట్ ఆడిటోరియం లో జిల్లా స్థాయి విగిలేన్సు అండ్ మోనిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెల 30 న అన్ని మండలాల్లో ఎస్.హెచ్.ఓ., తహసిల్దార్ ఆధ్వర్యం లో సివిల్ రైట్స్ డే జరపాలని, ఆ మీటింగ్ మినిట్స్ ను పంపాలని సూచించారు. డి.వి.ఎం.సి సభ్యులు బసవ సూర్య నారాయణ మాట్లాడుతూ ఎస్.సి. కాలనీలలో కొన్ని చోట్ల స్మశానాలు లేవని, మారి కొన్ని చోట్ల ఆక్రమించ బడ్డాయని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కలెక్టర్ స్పందిస్తూ ముగ్గురు ఆర్.డి.ఓ లు అన్ని ఎస్.సి కాలనీలలో తనిఖీ చేసి స్మశానాలు ఎక్కడెక్కడ లేవో , ఎక్కడెక్కడ ఆక్రమించ బడ్డాయో పరిశీలించి నివేదిక పంపాలన్నారు. ఉపాధి హామీ నిధులతో స్మశానాలు, వాటికీ రోడ్లు నిర్మాణానికి 10 లక్షలు చొప్పున మంజూరు చేయడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. మరో సభ్యులు చిట్టి బాబు మాట్లాడుతూ బాధితులకు పరిహారం చెల్లింపు ఆలస్యం అవుతోందని తెలుపగా నిధుల కోసం డి.ఓ లేఖ రాయడం జరిగిందని, నిధులు రాగానే చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కొన్ని చోట్ల 2 గ్లాస్ ల విధానం ఇంకనూ అమలవుతోందని తెలుపగా చట్టం పై, చట్టం లో నున్న శిక్షల పై సభ్యులు, పోలీస్ శాఖ వారు అవగాహన కలిగించాలని కలెక్టర్ తెలిపారు. సభ్యులు మజ్జి గణపతి, ఎం. రాము ఎస్.సి. కాలనీలలో పారిశుధ్యం అధ్వాన్నంగా ఉందని, , చట్టం పై అవగాహన కలిగించాలని కలెక్టర్ ను కోరారు. సమావేశం లో సభ్యులు లేవనెత్తిన అంశాలన్నిటికీ వచ్చే సమావేశం నాటికి పరిష్కారం లభించాలని, ఏక్షన్ టేకెన్ పై సభ్యులంతా సంతృప్తి చెందేలా చూడాలని సంబంధిత అధికారులు చర్యల పై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ ఏడాది మొదటి త్రైమాసికం లో ఎస్.సి., ఎస్.టి దాడుల పై 23 కేసు లు నమోదయ్యాయని, అందులో 21 కేసులు ఇన్వెస్టిగేషన్ లో ఉన్నాయని తెలిపారు. 60 రోజుల లోపల 17 కేసు లు ఇన్వెస్టిగేషన్ పూర్తయ్యాయని తెలిపారు. ట్రయల్ లో ఉన్న కేసులను త్వరగా పరిష్కారం అయ్యేలా చూడాలని పిపి కు తెలిపారు. పరిహారం చెల్లింపు లో 28 కేసులలో 35 మంది కి గానూ 31 లక్షల 75 వేల రూపాయలను ఈ క్వార్టర్ లో చెల్లించడం జరిగిందన్నారు.

శాసన మండలి సభ్యులు ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ ఎస్.సి., ఎస్.టి ల జీవన భ్రుతుల ను దెబ్బతీసే అంశాలను కూడా దాడులుగానే భావించాలని తెలిపారు. ఎస్.సి., ఎస్.టి లకు చెందిన ఎం.పి.టి.సి, జెడ్.పి.టి లను కూడా ఈ సమావేశానికి ఆహ్వానించాలని, వారి వద్దకు ఎక్కువ సమస్యలు వస్తాయని, వాటిని పరిష్కరించడానికి ఈ వేదిక వీలుగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేసారు.

ఈ సమావేశం లో డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, ఏ.ఎస్.పి సౌమ్య లత, సోషల్ వెల్ఫేర్ డి డి రామనందం డి.ఎస్.పి లు, ఆర్.డి.ఓ లు, జిల్లా అధికారులు, ఆఫీషియల్ సభ్యులైన ట్రాన్స్కో ఎస్.ఈ లక్ష్మణ రావు, ఎపిజిఎల్ఐ ఏ.డి. హైమవతి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 'కూటమి' అవినీతికి పరిశ్రమలు విలవిల

## బొత్స సత్యనారాయణ ఫైర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** రాష్ట్రంలో ప్రభుత్వ అండతో కూటమి పార్టీలు తమ అవినీతి సంపాధన కోసం పరిశ్రమలపై వేధింపులకు పాల్పడుతున్నారని శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. విశాఖపట్నం క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, మాజీ ఎమ్మెల్యేలు కరణం ధర్మశ్రీ, తైనాల విజయ్‌కుమార్ లతో కలిసి మీడియాతో మాట్లాడారు. కూటమి పార్టీ నేతల అరాచకాలతో రాష్ట్రంలోని పరిశ్రమల మనుగడే ప్రశ్నార్థకంగా మారిందని ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే జిందాల్ వంటి పారిశ్రామిక దిగ్గజాలన వేధించి రాష్ట్రం నుంచి సాగనంపారని, ఇప్పుడు కడప జిల్లాలోని సిమెంట్ పరిశ్రమలను మూయించే కార్యక్రమం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇంకా ఆయనేమన్నారంటే...

సీఎం చంద్రబాబు ఎక్కడ మాట్లాడిన రాష్ట్రంలో శాంతిభద్రతలు చక్కగా ఉన్నాయి, పరిశ్రమలు పెద్ద ఎత్తున పెట్టబడులు పెట్టేందుకు వస్తున్నాయని, వేల కోట్లుతో కొత్త పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయని గొప్పలు చెప్పుకుంటూ ఉంటారు. కానీ వాస్తవం చూస్తే ఉన్న పరిశ్రమలనే మామూళ్ళ కోసం, కాంట్రాక్టుల కోసం బెదిరించి, రౌడీయిజంతో భయభ్రాంతులకు గురి చేసి పారిపోయేలా కూటమి పార్టీల నాయకులు చేస్తున్నారు. పల్నాడు జిల్లాలో ముడుపుల కోసం పరిశ్రమలను మూయించారు. తాజాగా కడప జిల్లాలో సిమెంట్ పరిశ్రమపై జరిపిన దౌర్జన్యం అందరూ చూశారు. మూడు నాలుగు నెలల కిందట విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న కర్మాగారం వద్ద ఫ్లైయాష్ కోసం చేసిన గొడవ అందరికీ తెలుసు. కృష్ణపట్నంలో పవర్ ప్రాజెక్ట్ జనరల్ మేనేజర్‌పై ఎలాంటి దౌర్జన్యం చేశారో తెలుసు. ఎచ్చెర్లలో ఉన్న మద్యం ఫ్యాక్టరీని ప్రతి లోడ్ లారీకి మామూళ్ళు ఇవ్వాలని స్థానిక ప్రజాప్రతినిధులు ఏ విధంగా దౌర్జన్యం చేశారో చూశాం. ప్రతి జిల్లాలో కూడా ఇదే విధంగా వ్యవహరిస్తున్నారు. జిందాల్ యాజమాన్యం ఈ దేశంలోనే ప్రముఖ పరిశ్రమల సరసన గుర్తింపు పొందిన సంస్థ. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత వారిపై జరిపిన వేధింపులతో వారు మహారాష్ట్రకు వెళ్ళిపోయి అక్కడ మూడు లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టారు. ఇన్ని సంఘటనలు జరుగుతున్నా ఎక్కడా ప్రభుత్వం నుంచి స్పందన లేదు. పరిశ్రమలను వేధిస్తున్న వారిపై ఎక్కడా చట్టపరమైన చర్యలు లేవు. ముఖ్యమంత్రి మాత్రం పరిశ్రమలకు అనుకూలమైన ప్రభుత్వం మాది అని చెప్పుకుంటూ ఉంటారు. ఈ రాష్ట్రంలో పరిశ్రమలకు ఫ్రెండ్లీ వాతావరణంను ఎలా సృష్టిస్తారు. అధికారంను అడ్డం పెట్టుకుని అందరిపైనా జులుం ప్రదర్శిస్తున్నారు. కూటమి ప్రభుత్వం పెడుతున్న ఇబ్బందులను అందరూ గమనిస్తున్నారు. ఈ ప్రభుత్వ అలసత్వం, దుర్మార్గమైన ఆలోచనల వల్ల రాబోయే తరాలు చాలా ఇబ్బంది పడతాయి.

**తప్పును ఎత్తి చూపితే ఎదురుదాడి**

తిరుపతి గోశాలలో గోవుల మరణాలపై కరుణాకర్‌రెడ్డి వాస్తవాలను బయటపెడితే దానిని నిర్ధారించుకుని, సరిచేసుకోవాలి. అంతేకాని వాస్తవాలు చెప్పారని వారిని సవాల్ చేయడం, దమ్ముంటే నిరూపించాలంటూ ఎదురుదాడి చేయడం ఎంత వరకు సమంజసం? గోశాలలో ఆవుల మరణాలు నిజమేనని టీటీడీ ఈఓనే అంగీకరించారు. ఇటువంటివి భవిష్యత్తులో జరగకుండా చూసుకోవాలే తప్ప, కరుణాకర్‌రెడ్డి ఇంటి ముందు పోలీసులతో భీభత్సం సృష్టించడం, ఆయనపై పరుష పదజాలంతో దూషణలకు పాల్పడటం ఎంత వరకు సమంజసం? ఇదేనా అధికారపార్టీకి ఉన్న సంయమనం. తప్పు జరిగితే సరిదిద్దుకోవాలి, దానికి బాధ్యత వహించాల్సిన అవసరం ఈ ప్రభుత్వానికి లేదా? చివరికి సోషల్ మీడియా ద్వారా ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై కక్షసాధింపు చర్యలతో తప్పుడు కేసులు బనాయిస్తున్నారు. చట్టం ఎక్కడైనా నిస్పక్షపాతంగా పనిచేస్తోందా? కూటమి ప్రభుత్వం కారణంగా చట్టం అంటే ప్రజలకు గౌరవం, భయం లేకుండా పోయింది. వ్యవస్థలను నాశనం చేయడం మంచిది కాదు. విశాఖలోని రూ.1500 కోట్ల విలువైన భూమిని లులూ సంస్థకు కారుచౌకగా కట్టబెడుతున్నారు. దీనిని ఎత్తి చూపినా ప్రభుత్వంలో చలనం లేదు.

**విశాఖ మేయర్ పై అవిశ్వాస తీర్మానం ప్రక్రియ పారదర్శకంగా జరగాలి**

విశాఖ మేయర్ పై అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ నిస్పక్షపాతంగా, పారదర్శకంగా జరగాలని జిల్లా కలెక్టర్‌ను కోరాం. ఇప్పటికే వైయస్ఆర్‌సీపీ నుంచి గెలిచిన కార్పోరేటర్లక విప్ జారీ చేయడం జరిగింది. విప్ ధిక్కరించిన వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటాం. పార్టీ నుంచి కొందరు ఫిరాయించినా, మాకు కౌన్సిల్‌లో బలం ఉంది. ఓటింగ్‌కు వైయస్ఆర్‌సీపీ దూరంగా ఉంటుంది. మాకు మెజారిటీ ఉంది. మా మేయర్ నాలుగేళ్ళపాటు నిజాయితీగా పాలన సాగించారు. అటువంటి బీసీ మహిళపై టీడీపీ కుట్రతో పదవిని దక్కించుకునేందుకు అవిశ్వాసం పెట్టింది.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ మాజీ ఎం ఎల్ ఏ లు కరణం ధర్మశ్రీ, సైనాల విజయ్ కుమార్, సమన్వయకర్త కేకే రాజు, మొల్లి అప్పారావు , రవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర వైసీపీ ఇంచార్జ్ కూరసాల కన్నబాబుని కలిసిన దొండా రాంబాబు బృందం



**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):-** ఉత్తరాంధ్ర వైసీపీ ఇంచార్జ్, మాజీ మంత్రి, కురసాల కన్నబాబు ని గురువారం జడ్పీటీసీ దొండా రాంబాబు, సర్పంచులు పినపోలు రామునాయుడు, ముచ్చకర్ల శ్రీను, కోవెల ఈశ్వరరావు లు మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సన్మానం చేశారు. జడ్పీటీసీ రాంబాబు మాట్లాడుతూ రాబోయే రోజుల లల్లో వైసీపీ కి మరింత బలం ద్వారా స్థానిక ఎన్నికలు ల్లో విజయం సాధిస్తుందని రాంబాబు అన్నారు. మే నెలలో నియోజకవర్గం ల్లో సమావేశం ఏర్పాటు చేసే మరింత దిశగా ప్రయత్నం చేస్తామని కురసాల అన్నారు.

# రాయపు రాజుపేట గ్రామంలో భూ రీసర్వే కార్యక్రమం



**చోడవరం, (విశాఖ సమాచారమ్):-** మండలంలోని రాయపురాజుపేట గ్రామంలో భూమి సర్వే కార్యక్రమం ఈ గ్రామంలో మొదలుపెట్టారు రైతులకు భూమి రి సర్వే చేసి పాస్ పుస్తకాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టింది భూ సమస్యలు ఏమున్నా ఈ కార్యక్రమం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని రైతులు సంతోషపడుతున్నారు ఈ కార్యక్రమంలో మండల డివిజన్ ఆఫీసర్ బి. వెంకన్న, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ. గంగాధర్, గ్రామ సర్పంచ్ బొడ్డేడ. రామనాయుడు, వి ఆర్ ఓ, ఆర్ ఐ, సర్వేయర్లు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్‌లో పలు సమస్యలపై వినతి పత్రాలు



**దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):-** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న పోషణ పక్వాడ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీల కోసం తయారు చేసిన పిండి వంటలు స్టాల్స్ ను పరిశీలించి,సీమంతం కార్యక్రమంలో పాల్గొన, అనంతరం ప్రజా సమస్యలపై ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమాలు పాల్గొని ప్రజల సమస్యలపై వచ్చిన వినతి పత్రం స్వీకరించిన మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి , ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, రైవాడ ప్రాజెక్ట్ రిజర్వ్ చైర్మన్ పోతల పాత్రునాయుడు,మండల తెలుగుదేశం పార్టీ ప్రధానకార్యదర్శి శరఖన సూర్యనారాయణ, కొత్తపల్లి మాజీ సర్పంచ్ పెద్దాడ వెంకటరమణ,తారువా టిడిపి నాయకుడు అల్లు శ్రీనివాసరావు మరియు మండల ప్రభుత్వ ఉన్నత అధికారులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాలువలో పడి ఒక వ్యక్తి మృతి

## అధిక త్రాగుడు ఇందుకు కారణమా?



**చోడవరం, (విశాఖ సమాచారమ్):-** మద్యం మత్తులో ఒక వ్యక్తి కాలులో పడి మృతి చెందిన సంఘటన చోడవరంలో వెలుగు చూసింది. అనకాపల్లి కి చెంది చోడవరం కూతురు ఇంట్లో ఉంటున్నాడని చెబుతున్న కుదుమి ఏసు (40) చోడవరంలో రోడ్డుపై పారవేసిన ప్లాస్టిక్ సామాగ్రిని ఏరుకొని జీవిస్తుంటాడు.అయితే ఈ నెల 15వ తేదీ సాయంత్రం భారీ వర్షం కురిసింది. కాలువలు పొంగి రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం ఆంధ్ర బ్యాంకు సమీపంలో పారిశుధ్య కార్మికులు కాలువలు పూడిక తీస్తుండగా ఈ మృతదేహం బయటపడింది. వెంటనే వారు గ్రామపంచాయతీకి, పోలీసు వారికి సమాచారం అందించారు .

ఇతడు రాత్రి మద్యం సేవించి కాలువ గట్టుపై పడుకుని కాలువలో పడిపోయి ఉండవచ్చని స్థానికులు భావిస్తున్నారు.

సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలం చేరుకొని పరిస్థితి పరిశీలించి మృతదేహానికి పంచనామ నిర్వహించి పోస్టుమార్టంకు తరలించారు.దీనిపై పూర్తి వివరాలు తెలియ రావలసి ఉంది.

# విశాఖ సమాచారమ్

శుక్రవారం 18-4-2025


## విరుచుకుపడుతున్న మధుమేహం

మధుమేహం సునామీలా విరుచుకు పడుతోంది. ఇంటర్నేషనల్ డయాబిటిస్ ఫెడరేషన్ గత వారం విడుదల చేసిన డయాబిటిస్ అట్లాస్ ఇదే చెబుతోంది. 21వ శతాబ్దపు అతిపెద్ద ఆరోగ్య సమస్యల్లో ఇదొకటని హెచ్చరిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా 58.90 కోట్ల మంది దీంతో బాధపడుతుండగా.. 25.2 కోట్ల మందికి అసలు తమకు జబ్బున్న సంగతే తెలియదని పేర్కొంది. మనదేశంలోనూ ఇదే ధోరణి కనిపిస్తుండటం గమనార్హం. తక్షణం కళ్లు తెరవాలని ఈ గణాంకాలు సూచిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా మధుమేహం గల ప్రతి ఏడుగురిలో ఒకరు మన దేశానికి చెందినవారే. గత సంవత్సరం మనదగ్గర 20-79 ఏళ్ల వయసువారిలో మధుమేహం నిర్ధరణ అయినవారి సంఖ్య సుమారు 8.98 కోట్లు. సంఖ్యా పరంగా చైనా తొలి స్థానం ఆక్రమించగా.. మనదేశం రెండో స్థానంలో ఉండటం గమనార్హం. మనదేశంలో డయాబిటిస్ పెరుగుతున్న తీరుకు ఇది అద్దం పడుతోంది. మనదేశంలో మధుమేహంతో జీవిస్తున్నవారి సంఖ్య 2050 కల్లా 75% పెరిగే అవకాశం కనిపిస్తోంది. అంటే 8.98 కోట్ల నుంచి 15.67 కోట్లకు చేరుకోవచ్చని అంచనా. పట్టణీకరణ, జీవనశైలి మార్పుల వంటి కారణలెన్నో ఇందుకు దోహదం చేస్తున్నాయి.

అన్నింటికన్నా ఆందోళన కలిగించే విషయం మధుమేహం నిర్ధరణ కాని వారు పెద్ద సంఖ్యలో ఉండటం. మనదేశంలో మధుమేహం గలవారిలో 43% మందికి.. సుమారు 3.86 కోట్ల మందికి జబ్బున్న సంగతే తెలియదు! ఆరోగ్య సేవలు అందుబాటులో లేకపోవటం, మధుమేహాన్ని గుర్తించే వ్యవస్థలు తగినంత లేకపోవటం వంటివన్నీ ఇందుకు దోహదం చేస్తున్నాయి. ముఖ్యంగా పేద, మధ్య తరగతికి చెందినవారిలో ఇలాంటి ధోరణి ఎక్కువగా కనిపిస్తోంది.

మధుమేహం మూలంగా మన దేశంలో ఒక్క 2024లోనే 33 లక్షల మంది మరణించారు. సమయానికి జబ్బును గుర్తిస్తే, తగు చికిత్స తీసుకుంటే ఈ మరణాలు చాలావరకూ నివారించుకోగలిగినవే. మధుమేహం దుష్ప్రభావాలతో తలెత్తే జబ్బులూ ఉరుముతున్నాయి. గుండెజబ్బులు, కిడ్నీ వైఫల్యం, నాడులు దెబ్బతినటం వంటి సమస్యలు చాలామందిని వేధిస్తున్నాయి. టైప్ 2 మధుమేహం లేనివారితో పోలిస్తే దీంతో బాధపడుతున్నవారికి గుండె విఫలమయ్యే ముప్పు 84%, గుండె పోటు ముప్పు 72%, పక్షవాతం ముప్పు 52% అధికంగా ఉంటున్నట్టు తాజా గణాంకాలు చెబుతున్నాయి. అలాగే డిమెన్షియా ముప్పు 56% ఎక్కువగా ఉంటోంది. ఎంత త్వరగా మధుమేహం బారినపడితే మున్ముందు అంత త్వరగా డిమెన్షియా ముంచుకొస్తోంది. ప్రతి నలుగురు మధుమేహుల్లో ఒకరికి ఎంతోకొంత కంట్లో రెటీనా దెబ్బతింటోంది.

క్లోమగ్రంథిలో ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేసే కణాలు దెబ్బతినటం వల్ల తలెత్తే టైప్ 1 మధుమేహంలోనూ మనదేశం రెండో స్థానంలో ఉండటం గమనార్హం. దాదాపు 9.41 లక్షల మంది దీంతో బాధపడుతుండగా.. వీరిలో 3.01 లక్షల మంది పిల్లలు, 20 ఏళ్లలోపు వారే. టైప్ 1 రకం విషయంలోనూ మరింత అవగాహన పెరగాల్సిన అవసరముందని ఇది సూచిస్తోంది.

పట్టణీకరణ, జీవనశైలి మారటం మాత్రమే కాదు.. ఇప్పుడు వాతావరణ కాలుష్యమూ మధుమేహానికి పెను శాపంగా మారింది. మధుమేహాన్ని వీల్కెనంత త్వరగా గుర్తించటం, నిర్ధరించటం చాలా కీలకం. పరగడుపున రక్తంలో గ్లూకోజు మోతాదు 100 ఎంజీ లోపుంటే ఉత్తమం. ఇది 100-125 మధ్యలో ఉంటే ముందస్తు మధుమేహంలోకి అడుగుపెట్టినట్టే. 125 దాటితే మధుమేహం వచ్చినట్టే. భోజనం చేసిన రెండు గంటల తర్వాత రక్త పరీక్షలోనైతే గ్లూకోజు 140 ఎంజీ దాటితే ముందస్తు మధుమేహంగా, 200 దాటితే మధుమేహంగా పరిగణించాలి. పరగడుపున గానీ భోజనం చేశాక గానీ.. ఏదో ఒక పరీక్షలో గ్లూకోజు మోతాదు మించినా మధుమేహంగానే భావించాలి. మూడు నెలల గ్లూకోజు సగటును తెలిపే హెచ్‌బీఏ1సీ పరీక్ష ఫలితం 5.7 దాటితే ముందస్తు మధుమేహం, 6.5 దాటితే మధుమేహం వచ్చినట్టేనని గుర్తించాలి. గమనించాల్సి విషయం ఏంటంటే- ముందస్తు మధుమేహమైనా, మధుమేహమైనా రెండూ రక్తనాళాలను ఒకేలా దెబ్బతీస్తాయి. కాబట్టి ఇంకా మధుమేహం రాలేదు కదాని నిర్లక్ష్యం చేయొద్దు. మందులతో పాటు ఆహార, నియమాలు పాటిస్తేనే వ్యాధి అదుపులో ఉంటుందనే విషయం అత్యంత ప్రధానం.

## పంచాంగం

శుక్రవారం 18-4-2025
శ్రీ విశ్వావసు నామ సంవత్సరము
ఉత్తరాణాయణం, వసంత రుతువు
చైత్ర మాసం

| | |
|---|---|
| తిథి | : బ. పంచమి సా. 05.08 |
| నక్షత్రం | : జ్యేష్ఠ ప. 8.21 |
| వర్జ్యం | : సా. 5.02 ల 6.46 |

## మీ కలాన్ని సంధించండి

కథలు, కవితలు, సాహిత్య, రాజకీయ విశ్లేషణలు, వ్యాసాలు, ప్రత్యేక కథనాలు, సందర్భోచిత కథనాలు... ఇలా ఏదైనా సరే.. రాసే ఆసక్తి ఉన్న వారు పంపవచ్చు. మీకు 'విశాఖ సమాచారమ్' దినపత్రిక చక్కటి వేదికగా నిలుస్తుంది. బాగున్న రచనలను మీ పేరు , ఫోటోతో సహా ప్రచురిస్తాము.

**మీ రచనలు పంపించవలసిన ఈమెయిల్ అడ్రస్**
**vspnews4@gmail.com**
**వాట్సాప్ నంబర్ : 9100986585.**

# కేరళ వాసి రికార్డు ప్రయాణం

కేరళకు చెందిన మణికుట్టన్ కారులో ప్రయాణించి దేశంలోనే సుదీర్ఘమైన జర్నీతో ప్రపంచ రికార్డు నెలకొల్పాడు.

మణికుట్టన్ కేవలం 99 రోజుల్లో 69,207 కిలోమీటర్లు ప్రయాణించి గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌తో పాటు మరో 10 రికార్డులను తన ఖాతాలో నమోదు చేసుకున్నాడు.

మణికుట్టన్ ప్రయాణం 22 రాష్ట్రాలతోపాటు 6 కేంద్ర పాలిత ప్రాంతాల్లో కొనసాగింది.

కేరళలోని తిరువనంతపురంలో చెరియా కొన్నికి చెందిన మణికుట్టన్ తన కారుపై భారతదేశంలో 69,207 కిలోమీటర్ల దూరం ప్రయాణించాడు.

అతను లడఖ్‌లోని ఖర్దుంగ్ లా నుండి తిరిగి వచ్చాడు. ఇది ప్రపంచంలోనే ఎత్తైన మోటారు రోడ్లలో ఒకటి.

ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన మోటారు రోడ్లలో ఒకటైన లడఖ్‌లోని ఖర్దుంగ్ లా నుండి తిరిగి వచ్చే వరకు మణికుట్టన్ స్వయంగా 69,207 కి.మీ. కారు నడిపాడు.

అతను భూమధ్యరేఖ చుట్టుకొలతను దాదాపు ఒకటిన్నర రెట్లు కవర్ చేశాడు.

ఈ క్రమంలో మణికుట్టన్ ఇప్పుడు ఒకే దేశంలో ఎక్కువసేపు డ్రైవ్ చేసిన వ్యక్తిగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ పుటలకెక్కాడు. ఈ రికార్డు గతంలో అమెరికన్ల పేరిట ఉండేది. మునుపటి రికార్డు హోల్డర్ తన సొంత దేశంలో 121 రోజుల్లో 58,125 కిమీ దూరం




ప్రయాణించి రికార్డు సృష్టించగా దానిని ఇప్పుడు మణికుట్టన్ అధిగమించాడు.

కేవలం 99 రోజుల్లో 69,207 కి.మీ. మణికుట్టన్ గిన్నిస్ రికార్డును గెలుచుకోవడంతో పాటు మరో 10 రికార్డులను కూడా తిరిగి రాశాడు.

అతని రికార్డు ప్రయాణం 22 రాష్ట్రాలు, 6 కేంద్ర పాలిత ప్రాంతాలుగా సాగింది.

మణికుట్టన్ ప్రతిరోజూ సగటున 735 కిలోమీటర్ల చొప్పున నడిపేవాడు.

అతను నడిపిన వాహనం 2015 మోడల్ మహీంద్రా ఎక్స్‌యువి 500. తన ప్రయాణాన్ని 16 కెమెరాల ద్వారా చిత్రీకరించాడు. నిద్రపోవడం, తినడం వంటి ప్రాథమిక అవసరాలు మినహాయిస్తే, మణికుట్టన్ గడిపిన మిగిలిన సమయమంతా ప్రయాణం కోసమే.

మణికుట్టన్ రోడ్డు పక్కన ఉన్న స్టాల్స్ నుండి ఆహారం తింటూ తన కారులో వంట చేస్తూ తన ప్రయాణాన్ని కొనసాగించాడు. ఇందు కోసం వాహనంలో ఇన్వర్టర్, ఎలక్ట్రిక్ కుక్కర్ కూడా ఉంచుకున్నాడు.

రోజూ ఉదయం 5 గంటలకు తన యాత్రను ప్రారంభించి రాత్రి 11 గంటల వరకూ నడిపేవాడు. కానీ కొన్ని రోజుల్లో మణికుట్టన్ తన లక్ష్యాన్ని సాధించడానికి తెల్లవారుజామున 3 గంటల వరకుకూడా కారుని నడపాల్సి వచ్చింది.

ఈ రికార్డు యాత్రలో వాహనం సర్వీసింగ్ కోసం మధ్యలో ఓ మూడు రోజులు మాత్రమే హోటల్‌లో బస చేశాడు. బట్టలు ఉతకడానికి కూడా సమయం, సౌకర్యం లేని యాత్రలో చేతిలో 50 జతల బట్టలు ఉంచుకున్నాడు.

గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ప్రకారం, ఈ ప్రయాణం 2023 ఆగస్ట్ 13న ప్రారంభమైంది. ఈ ప్రయాణం చేరీయకొన్ని నవోదయ లైబ్రరీ నుండి ప్రారంభమై 2023 నవంబర్ 19న ముగిసింది.

ఈ ప్రయాణానికి 6,800 లీటర్ల డీజిల్ అవసరం కాగా రూ.7 లక్షలు ఖర్చయింది.

తిరువనంతపురం, కువైట్‌లలో షాపులతో విజయవంతమైన వ్యాపారవేత్తగా ప్రసిద్ధి చెందిన జీఎస్ మణికుట్టన్ అంతకుముందు గల్ఫ్‌లో కళ్లజోడు టెక్నీషియన్‌గా పనిచేస్తుండేవాడు. తనకు ట్రావెలింగ్ అంటే చాలా ఇష్టమని చెప్పాడు.

ఈ రికార్డ్ బద్దలు కొట్టడంలో డ్రైవూల్ జీపీఎస్ జిపిఎస్ కీలక పాత్ర పోషించిందని మణికుట్టన్ చెప్పాడు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ పర్యవేక్షణ, డేటా సమర్పణ కోసం నిర్దేశించిన కఠినమైన అవసరాలకు అనుగుణంగా, మణికుట్టన్ ప్రయాణాన్ని పర్యవేక్షించారు. గిన్నిస్ మూల్యాంకన బృందం అవసరమైన విధంగా కెఎంఎల్ కెఎంఎల్ ఫార్మాట్‌తో సహా మణికుట్టన్ నిర్దుష్ట అవసరాలకు అనుగుణంగా డ్రైవూల్ ఒక కస్టమ్ సొల్యూషన్‌ను అభివృద్ధి చేయడం గమనార్హం.

**- యామిజాల జగదీశ్**

# జాతి సెల్యూట్ చేయదగిన కేరక్టర్స్

ఇలాంటి మహానుభావులు నడయాడిన భారత దేశంలో మనం పుట్టడం నిజంగా గర్వకారణం..!

అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా ఉన్నప్పుడు ఓసారి ఊటీ వెళ్లారు.. అక్కడికి వెళ్లాక తెలిసింది, ఫీల్డ్ మార్షల్ శాంమానిక్ షా అక్కడే ఓ మిలిటరీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడని..!

1971 ఇండో-పాక్ యుద్ధ సమయంలో తను మన ఆర్మీ చీఫ్...!

తనను పరామర్శించాలని అప్పటికప్పుడు నిర్ణయించుకుని నేరుగా వెళ్లారు .. మానిక్ షా బెడ్ పక్కనే చాలాసేపు కూర్చుని ఆయన ఆరోగ్యస్థితిని కనుక్కున్నారు.., వేగంగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

తిరిగి వెళ్లిపోయే సమయంలో... "ఇక్కడంతా సౌకర్యంగానే ఉందా..? నేను చేయదగిన సాయం ఏమైనా ఉందా..? అడుగు మిత్రమా..?"అన్నారు కలాం..

"ఓ అసంతృప్తి ఉంది సార్..."అన్నాడు మానిక్ షా..

"ఏమిటది..?" కలాం మొహంలో ఆశ్చర్యం..

"నా దేశ ప్రథమ పౌరుడే నా దగ్గరకు వచ్చినప్పుడు నేను లేచి తనకు శెల్యూట్ చేయలేని స్థితిలో ఉన్నందుకు అసంతృప్తి సార్..." అన్నాడు కళ్లు తుడుచుకుంటూ..

కలాం కళ్లల్లో కూడా తడి... షా చేయి మీద చేయి వేసి ఆత్మీయంగా నొక్కారు.

"సార్, చిన్న రిక్వెస్టు... ఇరవై ఏళ్లుగా నాకు ఫీల్డ్ మార్షల్ ర్యాంకుకు తగిన పెన్షన్ రావడం లేదు.." చెప్పాడు షా.

కలాం ఢిల్లీ వెళ్లగానే చేసిన మొదటిపని... షా పెన్షన్ ఫైల్ తెప్పించుకోవడం.. తగిన ఆదేశాలు జారీచేయడం.. వారం రోజుల్లో డిఫెన్స్ సెక్రెటరీ ద్వారా 1.25 కోట్ల బకాయిలకు సరిపడా చెక్కును ప్రత్యేక కొరియర్ ద్వారా ఊటీకి పంపించారు.

దటీజ్ కలాం..!

ఇక్కడే చిన్న ట్విస్టు... ఆ డబ్బు మొత్తాన్ని మానిక్ షా ఆర్మీ రిలీఫ్ ఫండ్‌కు డొనేట్ చేశాడు..!

దటీజ్ షా...!

వావ్... ఎవరు ఎవరికి శెల్యూట్ చేయాలి..?

ఒకరు తక్కువ కాదు, ఒకరు ఎక్కువ కాదు... జాతి శెల్యూట్ చేయదగిన కేరక్టర్లు..!



దేశానికి , దేశ ప్రజలకు సేవ చేయడమంటే బందిపోట్లులాగా దోచుక తినటం కాదు..!

రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థను గౌరవించి ,వాటిని పాటించి , కాపాడటం..!

రేపటి మన దేశ పౌరులు ఇలాంటి వారి నుండి నేర్చుకోవాలి.



చికుబుకు చికుబుకు రైలే..

# అదిరింది నీ స్టైలే..!

**తొలి రైలు పరిగెత్తిన రోజు**
**(16.04.1853)**

చుకుచుకు రైలు వచ్చింది..
దూరం దూరం జరగండి
ఆగినాక ఎక్కండి..

ఔను..
172 సంవత్సరాల క్రితం
ఇదే రోజున..
నాలుగు వందల మంది..
బొంబాయి టు థానే..
దూరం తక్కువే(34 కిమీ)..
కాని..
ఒక ఘనచరితకు శ్రీకారం..
మహావ్యవస్థకు నుడికారం..
కూ కూ బండి అయింది
సువిశాల భారతావని
ప్రగతి రథం..
ఈడేరిన భారతీయుల మనోరథం..!

ఒకనాటి పొగబండి..
డీజిల్ ఇంజనుగా మారి..
విద్యత్తు పెరిగి విద్యుత్తు
రైలుగా ఎదిగి..
జోరు పెంచుకుని..
బుల్లెట్ ట్రైనుగా
అందుకుంది జోరు..
భారతీయ రైల్వేకి జోహారు!

నీ..నా..మనందరి బండి..
అదో సరదా..
రైలు ప్రయాణం..
చిన్ననాటి అనుభూతి..
అమ్మతో..నాన్నతో
తిరుపతి యాత్ర..
అప్పర్ బెర్తు..
అదెంత వర్తు..
కారు..విమానం..
వీటిని మించి థ్రిల్లు..
ఆ జ్ఞాపకాలు నెమరేసుకంటే
అదో జిల్లు..!

మొత్తానికి అలా
నాలుగు వందల మందితో
మొదలైన ప్రస్థానం..
రోజుకు 2.25 కోట్ల
ప్రయాణీకులు..
ఏటా ఒక ప్రపంచాన్నే
తిప్పేస్తూ..
భూగోళం చుట్టేస్తూ..
(ఏడాదికి 825 కోట్ల మంది..
రైల్వే పరిధి 66వేల కిమీ)
జగతిలోనేజి

అత్యంత భారీ వ్యవస్థ..
7500 స్టేషన్లు..
2.40 లక్షల వ్యాగన్లు..
69000 కోచులు..
9000 ఇంజన్లు..
13.50 లక్షల ఉద్యోగులు..
ప్యాసింజర్..గూడ్స్ రైళ్లు..
లోకల్..బుల్లెట్..
వందే భారత్..
మహాన్ హై మేరీ భారత్..
అదిరిపోయే రైళ్ల బారాత్..!

అత్యాధునిక వ్యవస్థలు..
పెరిగిన చార్జీలు...
సౌకర్యాలుజి
అన్నీ భేషు...
ఇంకా మారని
అసౌకర్యానికి చింతిస్తున్నాం
మారని తీరు..
రైళ్ల రాక..పోక..
తప్పని ఆలస్యం..
అమృతం విషం..
రైల్వేలో అతి పెద్ద దోషం..
జాగు పెరుగుతూ
నిమిషం నిమిషం..!
ఎక్కాల్సిన రైలు
జీవితకాలం లేటు..
మారని ప్రయాణీకుడి ఫేటు..!

అతి పెద్ద స్టేషన్ పేరు..
డబ్ల్యూఆర్ వెంకట లిబినరసింహరాజు
వారి పేట...
బుల్లి నామం..
ఎల్బి స్టేషన్..
4273 కిమీ దూరం..
అదే బండి..
డిబ్రుగర్ నుంచి కన్యాకుమారి..
నాలుగు రోజుల ప్రయాణం..
ఎక్కితే చాలు అవగతమయ్యే
భారతీయ పురాణం..
నాలుగు పొద్దుల పలకరించే
తొలి కిరణం..
మూడు రాత్రులు జాబిల్లితో
ప్రేమాయణం..!

సామాన్యుని
ప్రయాణ సాధనం..
గాంధీ గారి పెట్టెలు..
ఇప్పటికీ కిటకిట..
ఉద్యోగులకు
అప్ అండ్ డౌన్ కటకట..
కంప్లెయింట్ల నమోదుకు
టోల్ ఫ్రీ..
ఎంపీలకు మాత్రం
జీవితకాలం ఫ్రీ..
ఉద్యోగులకు పాసులు..
ప్రేమికులకు టైం పాసులు..
అక్కడే కుదిరిరిపోయే పెళ్ళిళ్ళు..మారిపోయే
కొన్ని బ్రతుకు చిత్రాలు..
కొందరి జీవితాల్లో చైత్రాలు..
మొత్తంగా..రైలు..
భారతీయ సంస్కృతీ సింబల్..
ప్రపంచ రైల్వేల్లో బాహుబలి..!

# కలకత్తాకే తలమానికం హౌరా బ్రిడ్జి, రైల్వే స్టేషన్



కలకత్తా సందర్శించేవారు తప్పనిసరిగా హౌరా వంతెన,హౌరా రైల్వే స్టేషన్ ల చూసితీరాలి.

ఈ రెండు బ్రిటీష్ వారు నిర్మించారు.హౌరా వంతెన ఇటు హౌరాను అటు కలకత్తా ను కలుపుతుంది. ఇది హుబ్లీ నదిపై నిర్మించిన సమతుల్య ఉక్కు వంతెన.దీన్ని తేలియాడే వంతెన అంటారు. ఈ వంతెనను ఒకపక్క హౌరా మరోపక్క కలకత్తా ఉంటాయి.

1943లో ప్రారంభించిన ఈ హౌరా వంతెన నిర్మించడానికి ఆరేళ్లు పట్టింది.ఈ వంతెన రవీంద్రనాథ్ టాగూర్ పేరు మీద రవీంద్ర సేతు అని పెట్టారు.కాని దీనిని హౌరా వంతెన అని పిలుస్తారు.705మీటర్ల పొడవు ఉన్న ఈ వంతెన వెడల్పు 21.6 మీటర్లతో రెండు వైపులా ఫుట్ పాత్‌లతో ఉంటుంది.ఈ వంతెన ఎత్తు 82 మీటర్లు ఉంటుంది.దీనిపై రోజువారీ ట్రాఫిక్ లక్షా 50 వేల మంది పాదచారులు, లక్ష వాహనాలు పైగా ప్రయాణిస్తాయి. హుగ్లీ నదిపై నిర్మించిన నాలుగు వంతెనలలో ఇది ఒకటి.హుబ్లీనది పై నిర్మించిన వంతెనలకు వివేకానంద సేతు, నివేదితా సీతు,విద్యాసాగర్ సేతు అని పెట్టారు. వివేకానందుడు శిష్యులు నివేదిత. ఆమె విదేశీయురాలు.విద్యాసాగర్ వృక్ష శాస్త్ర వేత్త.

ప్రపంచంలో ఆరవ పొడవైన ఉక్కు వంతెన. మొదట పాంటూన్ వంతెనగా నిర్మించారు. 1874లో వచ్చిన తుఫాన్ కారణంగా స్టీమర్ ఢీకొనడంతో దెబ్బతింది. మొదట వంతెనను రెండుగా విప్పి స్టీమర్లు, సముద్రవాహనాలు వెళ్లడానికి అనుమతించేవారు.1906 తరువాత రాత్రి మాత్రమే అనుమతించేవారు.ట్రాఫిక్ పెరగడంతో ప్రస్తుత వంతెన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ వంతెన నిర్మాణానికి నట్లు,బోల్ట్ లు వాడలేదు. రివిట్ల ద్వారా నిర్మించారు. కేవలం స్తంభాలపై నిర్మించారు. దీనికి 23,000 టన్నుల ఉక్కు అవసరమైంది. దాదాపు టాటా స్టీల్స్ వారు సరఫరా చేసారు. దీని నిర్మాణానికి అప్పట్లో 25 మిలియన్ల రూపాయలు ఖర్చయింది.ఈ వంతెనను కలకత్తా ముఖద్వారం అంటారు.మొట్టమొదట ఈ వంతెనపై ప్రయాణించినది కలకత్తా బ్రాండ్ ట్రామ్ కావడం విశేషం.ఈ ట్రాం (రైలులాగా రెండు పెట్టెలు) రోడ్డు మీద మీటర్గేజ్ లో ప్రయాణిస్తుంది. ఇటీవల ఈ ట్రాంలను ట్రాఫిక్ కు ఆటంకంగా భావించి తొలగించారు.ప్రస్తుతం కలకత్తాలో రెండు మార్గాల్లో మాత్రమే నడుస్తున్నది. హౌరా వంతెన మీద అనేక సినిమాలు వచ్చాయి.పాత హిందీ సినిమాల్లో దీనిమీద పాటలు కూడా వచ్చాయి.

తూర్పురైల్వేవిభాగంలోని హౌరా రైల్వే స్టేషన్ మిగిలిన స్టేషన్లకు భిన్నంగా ఉంటుంది.22 ప్లాట్ ఫాంలతోప్రపంచంలోనే అత్యంత పెద్దది, బిజీగా ఉండే రైల్వే స్టేషన్.రోజుకు పదిలక్షల మంది పైగా ప్రయాణికులు ఈ స్టేషన్ మీదగా ప్రయాణిస్తారు. ప్లాట్ ఫాంలన్నీ వరుసగా ఉంటాయి. ప్రయాణికులు ప్లాట్ ఫాంలు మారేటప్పుడు పైకీ క్రిందకీ తిరగాల్సిన అవసరం ఉండదు.చెన్నై స్టేషన్ కూడా ఇలాగే ఉంటుంది.ఈ రెండూ బ్రిటీష్ వారు నిర్మించడం విశేషం.కలకత్తామెట్రో పాలిటన్ ప్రాంతం లోని ఇంటర్ సిటీ రైల్వే నడిపే ఐదుస్టేషన్లలో ఇదొకటి.ఇది 1855లో ప్రారంభమైంది. మొదటి రైలు హౌరా నుంచి రాణీ గంజ్ నడిచింది.ఈ స్టేషన్ నుంచి 600 ప్యాసింజర్ రైళ్లు,252 ఎక్స్ ప్రెస్ రైళ్లు,మళ్లీ మెట్రో రైళ్లు నడుస్తున్నాయి.రెండు టెర్మినల్స్ గా మార్పు చేసారు.హౌరా స్టేషన్ కు భూగర్భ స్టేషన్ ఉంది.ఇది కలకత్తా మెట్రో గ్రీన్ లైన్ తో అనుసంధానించబడింది.1993 వరకూ ట్రాం సర్వీసులు నడిచాయి. ఈ ప్లాట్ ఫాం లు పొడవైనవి.ఇప్పటి స్టేషన్లు ఈ తరహాలో మార్పు చేస్తే తరచూ మారే ప్లాట్ ఫాం లతో ప్రయాణికులు ఇబ్బంది పడే అవకాశం ఉండదు.వృద్ధులకు అనుకూలంగా ఉంటుంది.

**- యం.వి.రామారావు, 8074129668**

## చరిత్రలో ఈ రోజు (ఏప్రిల్ 18)

**సంఘటనలు:**

1930 : భారత స్వాతంత్ర్యోద్యమము: 1930 ఏప్రిల్ 18 తారీకున సూర్య సేన్ ఇతర విప్లవకారులతో కలిసి మందుగుండు, ఆయుధాలను స్వాధీనం చేసుకుని ప్రభుత్వ సమాచార వ్యవస్థను విచ్ఛిన్నం చేసి ప్రాంతీయ ప్రభుత్వాన్ని ఏర్పరిచేందుకు చిట్టగాంగ్ లోని ఆయుధాగారాన్ని ముట్టడిరచారు.

1923: అల్లూరి సీతారామరాజు నేతృత్వంలో అన్నవరం పోలీస్ స్టేషన్‌పై దాడి

**జననాలు:**

1809: హెన్రీ డెరోజియో, అధ్యాపకుడు, పండితుడు, కవి

1880: టేకుమళ్ళ అచ్యుతరావు, విమర్శకులు, పండితులు.

1938: అత్తిలి కృష్ణారావు, వీధి నాటక రచయిత

1958: మాల్కం మార్షల్, వెస్టిండీస్ క్రికెట్ జట్టు మాజీ క్రీడాకారుడు.

1980: అనూప్ రూబెన్స్,సంగీత దర్శకుడు.

1989: సునయన, దక్షిణ భారత చలన చిత్ర నటి, మోడల్.

**మరణాలు:**

1859: తాంతియా తోపే, భారత స్వాతంత్ర్యోద్యమకారుడు.

1955: ఆల్బర్ట్ ఐన్‌స్టీన్, శాస్త్రవేత్త.

1974: గడిలింగన్న గౌడ్, కర్నూలు పార్లమెంటు సభ్యుడు

# డ్రైనేజ్ కాలువ పరిశుభ్రత

## ఆదర్శనగర్ 2 సచివాలయం సెక్రటరీ విజయలక్ష్మి



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):-** భీమునిపట్నం మండలం జివిఎంసి 2వ వార్డ్ సంగివలసలో మండుట ఎండలో డ్రైనేజ్ కాలువను జీవీఎంసీ సిబ్బంది తో పరిశుభ్రత చేస్తున్న ఆదర్శనగర్ 2 సెక్రటరీ విజయలక్ష్మి , ఈమె ప్రతిరోజు ఉదయం పరిసర ప్రాంతాలన్నీ దగ్గర ఉండి చేయించడమే కాకుండా మధ్యాహ్నం సమయం లో ప్రతిరోజు ఉదయం జీవీఎంసీ వారు పరిశుభ్రత చేసిన ప్రాంగణాన్ని పరిశీలిస్తూ ఏమైనా ఇబ్బంది కలిగిన ప్రదేశాన్ని మరలా వెంటనే పరిశుభ్రం చేపిస్తుంది. అలా చేయటం వలన దోమలకు , దుర్వాసనకు అనారోగ్యాలకు గురికాకుండా ఉండవచ్చునని ఆమె ఉద్యోగానికి తగు న్యాయం చేస్తుందని గ్రామస్తులు , ఆ యొక్క వీధి ప్రజలు ఆనందపడ్డారు.

# సెల్ టవర్ ఎక్కి ఒక వ్యక్తి ఆత్మహత్యాయత్నం



**అచ్యుతాపురం, (విశాఖ సమాచారమ్):-** అచ్యుతాపురం మండలానికి చెందిన గొర్ల ధర్మవరం గ్రామానికి చెందిన లంక హరి నాగ శంకర్రావు అనే రైతు అచ్యుతాపురం ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఉన్న సెల్ టవర్ ఎక్కి ఆత్మ హత్యా యత్నం చేసుకుంటానని బెదిరిస్తున్నాడు.

**వివరాల్లోకి వెళితే.**

లంక ధర్మవరం గ్రామానికి చెందిన రైతు ఎమ్మార్వో ఆఫీస్ లో తనకున్న భూమిని ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది వేరే వ్యక్తులకి పేరుమీద రికార్డులు మార్పు చేశారని ఆ భూమి నాది అని తన పేరు మీద ఉన్న భూమిని వేరే వ్యక్తికి ఎలా మారుస్తారని ఎమ్మార్వో ఆఫీస్ చుట్టూ ఎన్నోసార్లు తిరిగిన ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది తనను పట్టించుకోలేదని తన భూమి వేరే వ్యక్తి పేరు మీద నుంచి నా పేరు మీదకి రికార్డులు మార్చండి అని అడిగి నందుకు ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది నన్ను లంచం డిమాండ్ చేస్తున్నారని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు తక్షణమే తనకున్న భూమి తన పేరు మీద రికార్డులు మార్చాలని లేదంటే సెల్ టవర్ నుంచి దూకి ఆత్మ హత్య చేసుకుంటానని బాధితుడు ఆరోపిస్తున్నాడు.

# వడ్డాది పరిసర ప్రాంతాల్లో జోరు వాన



**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):-** మండలంలోని వడ్డాది, విజయరామరాజుపేట, చినఅప్పన్నపాలెం, బంగారుమెట్ట, ఎల్బిపి అగ్రహారం, లోపూడి, తదితర గ్రామాల్లో బుధవారం జోరు వాన కురిసింది. ఉదయం నుండి బాగా ఎండ కాసింది. సాయంత్రం 4 గంటల కి ఒక్కసారి వాతావరణం చల్లబడి గంటన్నర సేపు గాలులు తో కూడిన జోరుగా వర్షం కురిసింది. ఈ వర్షం తో ఉదయం నుండి ఎండ వేడిమి, ఉక్క పోత తో ఉక్కిరి బిక్కిరి అయిన ప్రజలు వాతావరణం చల్ల బడడం తో ఉపశమనం పొందారు. మామిడి, జీడీ తోటలకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రేక్షకులపై సమ్మోహనాస్త్రం

## ఆంధ్ర నాట్య మయూరి శుభ రాజేశ్వరి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ప్రముఖ న్యాయవాది ఆంధ్ర నాట్య కళాకారిణి టీఎస్ శుభ రాజేశ్వరి (మువ్వ)చేసిన ఆంధ్ర నాట్యం వీక్షకులను విశేషంగా అలరించింది. నవ జనార్ధన పారిజాతం అనే శ్రీకృష్ణుడు సత్యభామల మధ్య జరిగిన ఒక సన్నివేశాన్ని అర్థగంటసేపు వేదిక పై అలవోకగా చేసిన అభినయం ప్రేక్షకులను కట్టి పడేసింది . ఆమె ఎంతో సునాయాసంగా కళ్ళతో అభినయిస్తూ లయబద్ధంగా చేసిన నృత్యం ఆబాల గోపాలన్ని అలరించింది . మరుగున పడిపోయిన ఆంధ్ర నాట్యాన్ని నటరాజ రామకృష్ణ వెలుగులోకి తీసుకువచ్చారని ఆ నాట్యం పట్ల ఆసక్తితో చిన్నతనం నుండి నాట్యాన్ని అభ్యసించినట్టు ఆమె తల్లిదండ్రులు తెలిపారు. ఒకవైపు న్యాయవాది వృత్తి చేస్తూనే ప్రవృత్తిగా తను నేర్చుకున్న ఆంధ్ర నాట్య ప్రాచర్యం కోసం ప్రదర్శనలు ఇస్తున్నారు. తన అమ్మమ్మ గారి కోరిక మేరకు నాట్యాన్ని అభ్యసించినట్టు ఆమె తల్లి దండ్రులు తెలిపారు. 20 రోజులుగా అనకాపల్లి శ్రీ నూకాంబికమ్మ వారి రాష్ట్ర పండగ మహోత్సవాల్లో భాగంగా స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ నేతృత్వంలో కూచిపూడి భరతనాట్యం వంటి శాస్త్రీయ నృత్యాలు మహా యజ్ఞంలో సాగుతున్నాయి. ఈ వేదికపై రాష్ట్ర నలుమూలల నుండి కళాకారులు నృత్య ప్రదర్శనలు ఇస్తూ కళాభిమానుల అభిమానాన్ని చూరగొంటున్నారు. అటువంటి వేదికపై శుభరాజేశ్వరి ( మువ్వ) చేసిన నాట్యం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది . ఆమె తొలిసారిగా ఈ ప్రాంతానికి ఆంధ్ర నాట్యాన్ని పరిచయం చేయడం అభినందనీయమని కళాభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. అలాగే ఆమె సనాతన ధర్మం గురించి భారతీయ సంస్కృతి సాంప్రదాయాల ఔన్నత్యం గురించి చేసిన ప్రసంగం సైతం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆమెను ఘనంగా సత్కరించారు.

# ట్రాఫిక్ పోలీసులకు కూలింగ్ గాగుల్స్, టోపీల అందజేత



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** అనకాపల్లి ట్రాఫిక్ పోలీసులకు వాసవి క్లబ్, కెమిస్ట్ అసోసియేషన్, అలయన్స్ క్లబ్ సహకారంతో టోపీలను, సాయిరాజా వెల్ఫేర్ ట్రస్ట్, రాజా ఆప్టికల్స్ అండ్ కంటి ఆసుపత్రి సహకారంతో కూలింగ్ కళ్లజోళ్లు బుధవారం ఉదయం అనకాపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ట్రాఫిక్ సిఐ ఎం వెంకట నారాయణ గారి చేతులమీదుగా పోలీసులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ ఎం వెంకటనారాయణ మాట్లాడుతూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న వాసవి క్లబ్, కెమిస్ట్ అసోసియేషన్ అలయన్స్ క్లబ్ వారిని మరియు ఎంతోమంది పేద ప్రజలకు సొంత నిధులతో ఉచిత కంటి పరీక్ష శిబిరాలు నిర్వహిస్తూ ఉచిత ఆపరేషన్లు చేయిస్తూ ఈరోజు ట్రాఫిక్ పోలీసులకు ఉచితముగా కూలింగ్ కళ్ళజోళ్ళను అందించిన పూసర్ల రాజాను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సాయిరాజా వెల్ఫేర్ ట్రస్ట్ మరియు రాజా ఆప్టికల్స్ అండ్ కంటి ఆసుపత్రి అధినేత పూసర్ల రాజా మాట్లాడుతూ విధి నిర్వహణలో తమ కుటుంబాన్ని ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా ఎండలో సైతం ప్రజా సేవకే అంకితమైన పోలీసులకు ఈ విధంగా ఈరోజు కళ్ళజోళ్ళు ఇవ్వడం చాలా ఆనందదాయకమని అన్నారు. శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి, విశాఖపట్నం వారి సహాయ సహకారాలతో ఉచిత కంటి పరీక్ష శిబిరాలు నిర్వహిస్తున్నామని, అవసరమైన వారికి వారి సహాయ సహకారాలతో పూర్తి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తున్నామని, ఎవరికైనా ఎక్కడైనా ఉచిత కంటి శిబిరాలు నిర్వహించాలన్న, ఉచిత కంటి ఆపరేషన్లు చేయించాలన్న 903 222 3330 కు సంప్రదించాలని పూసర్ల రాజా కోరారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్, అలయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మరియు సభ్యులు, కెమిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శివ, ట్రాఫిక్ సిఐ శేఖర్ హెడ్ కానిస్టేబుల్ రెడ్డి శీను సిబ్బంది పాల్గొన్నారు.

# నాపై దురుద్దేశంతో ఆరోపణలు చేస్తున్నారు : ప్రిన్సిపల్ అన్నపూర్ణ

- వికలాంగురాలనని కూడా చూడకుండా తీవ్ర మనస్థాపానికి గురిచేస్తున్నారు...
- అధ్యాపక సిబ్బంది తనను పంపించేయాలనే కుట్ర పన్నుతున్నారని ఆరోపణ..
- రాజకీయ నాయకులు, అధికారులు కూడా బెదిరింపులకు పాల్పడుతున్నారు.. !!
- కాలేజీ సిబ్బందే పిల్లలను తప్పుదోవ పట్టించారు.



**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):-** వడ్డాది జూనియర్ కళాశాల విద్యార్థుల వెనుకబాటు, అధ్యాపక సిబ్బందిపై వచ్చిన ఆరోపణలు పై స్థానిక మీడియా ప్రతినిధులు కళాశాల ప్రిన్సిపల్ వై. వి. ఎల్ అన్నపూర్ణ ను వివరణ కోరగా ఆమె మాట్లాడుతూ తోటి అధ్యాపకులు తనకు ఎంత మాత్రం సహకరించడంలేదని తాను వికలాంగురాలనని అన్ని విషయాలు పరిశీలించలేక పోతున్నానని, కళాశాల అధ్యాపక సిబ్బంది లో కొంతమందికి ఎటువంటి బాధ్యత లేదన్నట్టుగా లెక్చరర్లు వ్యవహరిస్తున్నారని కావాలనే తనను ఇక్కడి నుంచి పంపించేయాలనే దురుద్దేశంతోనే తన పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని దీనికి అధికారుల అండదండలు కూడా ఉన్నాయని తనకు విపరీతమైన బెదిరింపులు కూడా వస్తున్నాయని తనకు ఏమైనా హాని జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని కొంతమంది తన కారును కూడా లోపలికి రానివ్వమని తనను కూడా కాలేజీలో అడుగు పెట్టనివ్వమని పలు రకాలుగా బెదిరింపులకు పాల్పడ్డారని దానితో బయట వ్యక్తులు లోపలికి రాకుండా గేటు మూసి వేయవలసి వచ్చిందని తెలిపారు. కొంతమంది లెక్చరర్లు విద్యార్థులను కావాలనే తప్పుదోవ పట్టించడం తాను చూశానని దీని వలన విద్యార్థులు పూర్తిగా క్రమశిక్షణ కోల్పోయారని కళాశాల మేడ పైన వాటర్ ట్యాంకులు పైపులను పూర్తిగా ధ్వంసం చేశారని ఇలాంటి చాలా విషయాలు తాను కళ్లారా చూసి అడిగినందుకు తనకు అటు రాజకీయంగా, అధికారికంగా కూడా బెదిరింపులు వస్తున్నాయని వాటిలో కొన్నింటికి తన దగ్గర ఆధారాలు కూడా ఉన్నాయని వీటన్నిటిమీద త్వరలోనే అన్ని విషయాలు బయటపెడతానని తాను ఇంతకంటే పెద్ద, పెద్ద కాలేజీల్లో పని చేసి వచ్చానని తాను ఎటువంటి తప్పు చేయలేదని భయపడవలసిన అవసరం లేదని హెచ్చరించారు.

# ల్యాండ్ రెవిన్యూ సమస్యలన్నీ ప్రణాళికాయుతంగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



**పాడేరు/ జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** జిల్లాలో ల్యాండ్ రెవిన్యూ సమస్యలన్నీ ప్రణాళికా యుతంగా పూర్తి స్థాయిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవిన్యూ సమస్యలపై నిర్వహించిన వర్క్ షాప్ లో కలెక్టర్ మాట్లాడుతూ, ఇటీవల నిర్వహించిన రెవిన్యూ సదస్సులలో అందిన ఫిర్యాదుల పరిష్కారం పూర్తి కాలేదని, ఇంకా అనేక సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. రెవిన్యూ పెండింగ్ సమస్యలపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించినందున ఇప్పటికే ఉన్న సమస్యలను నాణ్యవంతంగా పరిష్కరించాలని, అవి కాకుండా రెవిన్యూ అధికారులు గుర్తించిన సమస్యలను కేటగిరీల వారిగా విభజించి సత్వర పరిష్కారం కల్పించాలని సూచించారు. ముఖ్యంగా అలినేషన్ అఫ్ ల్యాండ్, మ్యుటేషన్, ఆర్ ఓ ఆర్, ఇనాం ల్యాండ్స్ భూ స్థిరీకరణ, రి సర్వే తదితర సమస్యలను, ఆన్ లైన్, ఆఫ్ లైన్ తేడాలను, క్లరికల్ తప్పులను సరిదిద్దాలని ఆదేశించారు. అదేవిధంగా అన్ని సమస్యలు నిబంధల ప్రకారమే పరిష్కరించాలని, నిబంధనలకు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. ఇందుకు సంబంధించి వారం వారం ప్రగతి నివేదికలు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ డా. అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డిఆర్ఓ కె.పద్మలత పాడేరు డివిజన్ 11 మండలాల తహసిల్దార్లు, ఉప తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# 21న కంచి విశ్వవిద్యాలయ ప్రవేశాలు

## శంకర మఠం అధ్యక్షులు డాక్టర్ టి.రవిరాజు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** కంచి విశ్వవిద్యాలయ ప్రవేశాలు ఈ నెల 21న విశాఖపట్నం శంకరమఠంలో నిర్వహించనున్నట్టు శ్రీకంచి కామకోటి శంకర మఠం అధ్యక్షులు డాక్టర్ టి.రవిరాజు ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో విశాఖపట్నం ద్వారకానగర్ శంకరమఠంలో 21న, 22న విజయనగరంలోని సన్ స్కూల్ ఆవరణలో, అదే రోజు శ్రీకాకుళంలోని గాయత్రి స్కూల్, గీతాంజలి స్కూల్ ఆవరణలోనూ ప్రవేశప్రక్రియ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియలో పాల్గొనేందుకు యూనివర్శిటీ వీసీ ఆచార్య గుళ్లపల్లి శ్రీనివాస్,అడ్మిషన్ల చైర్మన్ ఆచార్య కె.వెంకటరమణన్, ఫ్యాకల్టీ డాక్టర్ డి నాగేశ్వరరావు, డీన్, సిబ్బంది రానున్నట్లు డాక్టర్ రవిరాజు ప్రకటనలో తెలిపారు.

## "ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ స్కీమ్ యువత వినియోగించుకోవాలి"- ఎంపీ రమేష్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** భారత ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ అధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన పిఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్ (పిఎంఐఎస్) ను అనకాపల్లి జిల్లా యువత సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ డాక్టర్ సి.ఎం. రమేష్ పిలుపునిచ్చారు. గత సంవత్సర బడ్జెట్ సమావేశాలలో ప్రకటించిన పిఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్ ద్వారా కార్పొరేట్ వాతావరణంలో ప్రముఖ కంపెనీల అధ్వర్యంలో యువతకు నైపుణ్య శిక్షణ అందించే లక్ష్యంగా పెట్టుకుంది. 21-24 సంవత్సరాల మధ్య వయస్సు గల యువత కోసం 1.25 లక్షల ఇంటర్న్‌షిప్‌లను అందించాలనే లక్ష్యంతో 'పైలట్ ప్రాజెక్ట్' ప్రారంభమైంది.

పథకం యొక్క వివరాలు www.pminternship.mca.gov.in పోర్టల్ లో అందుబాటులో ఉన్నాయి. ప్రత్యేకమైన యాప్ డౌన్లోడ్ చేసుకుని యువత తమ పేరును నమోదు చేసుకోవచ్చు. దరఖాస్తు ప్రక్రియ 22 ఏప్రిల్ 2025 వరకు కొనసాగుతుంది. ఈ ఇంటర్న్‌షిప్ కు ఎంపికైన ప్రతి ఒక్కరికీ నెలవారీ భత్యంగా 5000 రూపాయలు, వన్-టైమ్ గ్రాంట్‌గా రూ.6000 లతో పాటు, బీమా కవరేజీ కూడా అందించబడుతుంది.

వికసిత్ భారత్ లో భాగంగా ప్రపంచ స్థాయి నైపుణ్యాలతో యువతకు సాధికారత కల్పించడం ఈ పథక లక్ష్యం. కనుక అనకాపల్లి పార్లమెంటరీ నియోజక వర్గం లోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, మీ బంగారు భవిష్యత్తుకు బాటను సుగమం చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నాని, అనకాపల్లి జిల్లా లోని సంబంధిత శాఖ అధికారులు కూడా ఈ పథకంపై జిల్లాలోని యువతకు అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని ప్రత్యేకంగా అభ్యర్థిస్తున్నానని, ఎంపీ సి.ఎం. రమేష్ తెలిపారు.

# చిత్రలేఖన పోటీల్లో కైరలి విద్యార్థుల ప్రతిభ



**దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):-** మండలంలోని దేవరాపల్లి కైరలీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ఇటీవల విజయవాడలో డ్రీమ్ యంగ్ అండ్ చిల్డ్రన్స్ ఆర్ట్ అకాడమీ, ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ వారు సంయుక్తంగా నిర్వహించిన 12వ జాతీయ చిత్రలేఖన పోటీల్లో మంచి ప్రతిభ చూపి బహుమతులు గెలుచుకున్నారు. జరిగాయి. ఈ పోటీల్లో 123 మంది విద్యార్థులు పాల్గొనగా 12 బంగారు పతకాలు , 16 రజిత పథకాలు సాధించారు. ఈ పోటీలను డ్రాయింగ్ టీచర్ వై. సముద్రం( సాగర్ ఆర్ట్స్) , స్థానిక స్కూల్ కరస్పాండెంట్ ఎం.కే. దినేష్, హెడ్మాస్టర్ కే. యు .లిస్సి సమక్షంలో నిర్వహించారు. ఇంత ఎక్కువ మంది పిల్లలు లో ఉన్న ప్రతిభను గుర్తించి పోటీలలో పాల్గొనడానికి ప్రోత్సహించిన నందుకుగాను పాఠశాల యాజమాన్యానికి " బాల ప్రోత్సాహక అవార్డును"ఇచ్చారు. స్వర్ణ పతకాలు, రజత పతకాలు పొందిన విద్యార్థిని, విద్యార్థులకు మండల ఇంచార్జ్ ఎం.ఈ.ఓ 1. బి .పడాల్ దాస్ గ చేతుల మీదుగా అవార్డు, మెడల్స్, సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. ఈ జాతీయ స్థాయి చిత్రలేఖనం పోటీలలో గెలుపొందిన విద్యార్థిని,విద్యార్థులను అభినందించారు. చిత్రలేఖనంలో మెలికువలు నేర్పిన డ్రాయింగ్ టీచర్ సముద్రం(సాగర్) ను ఎం.ఈ.ఓ పడాల్ దాస్ కరస్పాండెంట్ దినేష్, హెడ్మాస్టర్ లిస్సి అభినందించారు.

# శ్రీవారి దర్శనం పట్ల కృతజ్ఞత



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** రాష్ట్రం లోని దివ్యాంగులు ఆఫ్ లైన్ విధానములో శ్రీవారిని దర్శనానికి అనుమతించడం పట్ల శ్రీరామ్ దివ్యాంగుల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడు కసిరెడ్డి అర్జున్ ఆనందం వ్యక్తం చేశారు తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వి ఆర్ నాయుడుకి హృదయ పూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు.

# ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం



**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):-** మండలంలోని ఎల్బీపీ అగ్రహారం, బంగారుమెట్ట గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సీహెచ్ లచ్చన్న ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.తొమ్మిది రకాల జాతులు 30 రకాల విత్తనాలతో పీఎండ్స్ కిట్స్ తయారు చేయించుట జరిగింది. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సీహెచ్ లచ్చన్న మాట్లాడుతూ తొలకరి వర్షాలకు ముందుగా ఎకరాకు 12 కేజీలు చొప్పున రైతుల తమ పొలంలో వరి నాట్లు వేయడానికి ముందు భూమిలో వేసుకోవాలని తెలిపారు. దీని వలన ఈ పీఎండ్స్ పద్ధతి 365 రోజులు భూమిని కప్ప బడి ఉంచే నిరంతరాయ సాగు పద్ధతి శ్రీకారం చుడుతుందని వివిధ పంటలు వేర్లు భూములో ఆశ్రమం కల్పించి పంటలకు ఉపయోగపడే సంతతుని అభివృద్ధి పరుస్తాయని తెలిపారు. తద్వారా ప్రధాన పంటకు కావలసిన సూక్ష్మ, స్థూల పోషకాలు అందుబాటులోకి తీసుకువచ్చి మొక్కల వేరు వ్యవస్థ గ్రహించేటట్టు చేస్తాయని, నవధాన్య పంటలు పశువులకు పోషక విలువలతో కూడిన పచ్చి మేతగా ఉపయోగపడతాయని నేల గుల్లబారి వానపాములు అభివృద్ధి చెంది నేలలో నీటి నిలువ సామర్థ్యం పెరుగుతుందని పలు పంటలు సాగువలన అదనపు ఆదాయం లభిస్తుందని నేల కోతకు గురి కాదని జీవవైవిధ్యం పెరుగుతుందన్నారు. నేలలో సేంద్రీయ కర్బన శాతం పెరిగి ప్రధాన పంటలో రసాయన క ఎరువులు వినియోగం తగ్గుతుందని ప్రధాన పంటలో కలుపు తగ్గుతుందన్నారు. ప్రధాన పంటలో తెగుళ్లు తట్టుకునే సామర్థ్యం పెరిగి ప్రధాన పంటలో దిగుబడి పెరుగుతాయని ప్రధాన పంట వాతావరణ వైపరీత్యాలకు తట్టుకుని సామర్థ్యం పెరుగుతుందని ఈవిధం గా పీఎండ్స్ (నవధాన్యాలు) వేయడం వలన భూమికి, పంటకు ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారి భాస్కరావు, ఎల్బీపీ అగ్రహారం సర్పంచ్ మొల్లి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ తమరాన దాసు, కొండపాలెం సర్పంచ్ ఎం. వెంకట సోమినాయుడు, బంగారుమెట్ట సర్పంచ్ మెరుగు బాబురావు, ఎంపీటీసీ ఎల్లపు జగ్గారావు, ఎం. మోహనరావు, ఎన్ఆర్జీఎస్ జిల్లా కార్యదర్శి, ఆర్ ఎస్ కె ఇంచార్జి లు నాగమణి, చిన్న, నాయుడు బాబు, శ్రీనివాసరావు బుచ్చయ్యపేట మండల ఏపీసీన్ఫ్ సిబ్బంది, రైతులు, యూనిట్ క్యాడర్స్ పాల్గొన్నారు.

# వైభవంగా దుర్గామాంబ అమ్మవారి పండుగ



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ మండలం రావాడ పంచాయతీ ధర్మరాయుడు పేట గ్రామ ఆరాధ్య దైవం శ్రీశ్రీ దుర్గమాంబ అమ్మవారి పండుగను గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల వైకాపా పార్టీ అధ్యక్షులు కోనరామారావు ఆహ్వానం మేరకు విచ్చేసిన పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ , రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు , జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వై.సి.పి నాయకులు మాజీ ఎంపీటీసీ కావలి రాజు, కావలి వాసు, జమ్ముల అశోక్ , పల్లా గోవింద్, కోన రామునాయుడు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పచ్చికూర రాము



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** అనకాపల్లి మం డలం కుంద్రం గ్రామానికి చెం దిన టీడీపీ సీనియర్ నాయకుడు పచ్చికూర రామును అనకాపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాము టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో అంకిత భావంతో పని చేశారు. రాము టీడీపీ ఆవిర్భావానికి ముందు వార్డు సభ్యుడిగా, అన్నపూర్ణ బ్యాంక్ డైరెక్టర్ గా, పాల సంఘం అధ్యక్షుడిగా, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడిగా మూడు సార్లు, విద్యా కమిటీ జిల్లా సభ్యుడిగా పలు పదవులను నిర్వహించారు. రాము తండ్రి, కుమార్తె స్వరూప సర్పంచ్ లుగా కూంద్రం గ్రామానికి పని చేశారు. రామును మార్కెట్ కమిటీ చైర్మన్గా నియమించడం పట్ల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రహదారుల గొంతులపై వైసీపీ వినూత్న నిరసన



**బుచ్చయ్యపేట, (విశాఖ సమాచారమ్):-** మండలంలోని వడ్డాది జంక్షన్లో రోడ్లు గుంతలు పడిపోవడంతో రోడ్లు మరమ్మతులు చేసి కొత్త రోడ్లు వేయాలని గురువారం వడ్డాది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు దొండ నారాయణమూర్తి ఆధ్వర్యంలో ధర్నా చేసి వినూత్న రీతిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. వడ్డాది - భీమునిపట్నం రోడ్డు ఈ రోడ్డుపై సుమారు 60 గ్రామాల నుంచి ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారని విశాఖపట్నం, నర్సీపట్నం, పాడేరు ఈ రోడ్డుపైనే ప్రధాన రహదారిగా ప్రజలు వాహనదారులు ప్రయాణం సాగిస్తున్నారని కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు 11 నెలలు కావస్తుందని ఇప్పటికీ కూడా రోడ్లు బాగు చేయలేదని రగదారులు చాలా అధ్వానంగా ఉన్నాయని ఈ రోడ్లపై రాకపోకలు సాగించినందుకు ప్రయాణికులు చాలా ఇబ్బంది గురవుతున్నారని ప్రమాదాలు కూడా చోటుచేసుకుంటున్నా యని ఇన్ని జరుగుతున్న సరే రోడ్లు బాగు చేయడంలో ప్రభుత్వం పూర్తి విఫలమైందని ప్రభుత్వ ద్దు నిద్ర విడాలని ఈ రోడ్లపై ప్రయాణిస్తున్న ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్న ప్రభుత్వం నిమ్మకి నీరు ఎత్తినట్టు వ్యవహ వివరించడం దుర్మార్గమని ఈ ఈ రోడ్లపై గోతులు కాదు నూతులు మారాయని వర్షం పడితే ఈ రోడ్లు చెరువులు నదులు తలపిస్తున్నాయని ఈ రోడ్లు వలన ప్రజలు ప్రయాణికులు ఇబ్బంది దృష్టియా వడ్డాది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈ ధర్నా చేపట్టిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన ప్రజల గొంతుకు గా ఉంటుందని తక్షణమే రోడ్లు పై గుంతలు పూడ్చి కొత్త రోడ్లు వెయ్యాలని లేనిపక్షంలో ప్రజలు పక్షాన పోరాడుతామని తక్షణమే రోడ్లు మరమ్మ చేయకపోతే విడతల వారిగా ఆందోళన చేపడుతామని అలాగే వడ్డాది, విజయరామరాజుపేట వంతెన లు నిర్మించాలని గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో వడ్డాది వంతెన కూలిపోయిన మూడు నెలల్లో కోటి పది లక్షలతో డైవర్షన్ వంతెన నిర్మించమని. వడ్డాది జంక్షన్ లో వర్షం పడితే డ్రైనేజీ వ్యవస్థ లేక నీరు నిలిచిపోతే 90 లక్షలతో రోడ్డు ఎత్తి చేసి జంక్షన్ ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థ నిర్మించి నిర్మించి 40 సంవత్సరాల డ్రైనేజీ సమస్యను పరిష్కరించామని దొండ నారాయణ మూర్తి తెలిపారు. అనంతరం రోడ్డుపై వలవేసి చాపలు పట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దొండా లలితా నారాయణమూర్తి మాజీ డిసిసిబి డైరెక్టర్ కోవెల జనార్దన్ రావు ఎంపీటీసీ సభ్యుడు కోరుకొండ రమణ, వార్డు సభ్యులు గుమ్మిడి ప్రసాద్, అడప వరహాలు బాబు, భూపాసన మురళి, స్కూల్ కమిటీ చైర్మన్ తురాయి మనోహర్, నాయకులు. చింతల శంకర్రావు, రాజా, సుంకర నాగేష్ రావు, బొబ్బరి నానాజీ ప్రగతి శ్రీనివాసరావు కళాసి సంఘం సభ్యులు వర్తక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నూకాంబిక అమ్మవారి రాష్ట్ర పండగ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** ప్రసిద్ధి చెందిన అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారి రాష్ట్ర పండుగ మహోత్సవాలలో భాగంగా 20 వ రోజు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. బుధవారం రాత్రి ఆరు గంటల నుండి 10 గంటల వరకు వకులమాత కోలాట బృందం వెంకటరత్నం, అరుణ మాకవరపాలెం, కుసుమ హరినాథ్ డాన్స్ అకాడమీ, విశాఖపట్నం ,చిన్నారుల ప్రదర్శన ఆకట్టుకున్నాయి. అకాడమీ విద్యార్థులు ప్రదర్శించిన శ్రీనివాస కళ్యాణం, భక్త ప్రహ్లాద, మహిషాసుర మర్దిని నృత్య రూపకాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పూసర్ల రాజా, బర్నికాన నరసింహమూర్తి, పొలిమేర నాగ, సిరసపల్లి సన్యాసిరావు, పొలిమేర బాలాజీ పాల్గొన్నారు. . ఈ సందర్భంగా ముఖ్య అతిథి బర్నికాన నరసింహమూర్తి మాట్లాడుతూ మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రాంకీ పర్యవేక్షణలో జరుగుతున్న ఈ కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకుంటున్నాయి.

## దాడిని కలిసిన పచ్చికూర రాము



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పచ్చికూర రాము అనకాపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా తెలుగుదేశం పార్టీ అధిష్టానం నియమించిన సందర్భంగా మాజీ మంత్రి దాడి వీరభద్ర రావు ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దాడి వీరభద్ర రావు పచ్చికూర రాము ను శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆసుపత్రిలో ప్రపంచ హిమోఫీలియో దినోత్సవం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్ ప్రతినిధి):-** జిల్లా కేంద్రం అనకాపల్లి పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ ఆసుపత్రి లో గురువారం ప్రపంచ హిమోఫీలియో దినోత్సవం ర్యాలీ నిర్వహించారు. హిమోఫీలియో వ్యాధి పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపెరెండెంట్ శ్రీవాసరావు మాట్లాడుతూ హిమోఫీలియో అనేది వంశపరాపార్యంగా వచ్చే రక్తం కు సంబందించిన ఒక వ్యాధి అని ఈ వ్యాధి ఎక్కువగా చిన్న పిల్లల్లో 2 నుండి 3 సంవత్సరాల మధ్యలో ప్రాకుతున్నప్పుడు, నడుస్తున్న సమయంలో ఇది ఎక్కువగా కనబడుతుందని ఈ వ్యాధి వస్తే దెబ్బలు తగిలినప్పుడు శరీరం వాచి నల్లగా కములుతుందని, అలాగే కండరాలు, కీళ్ల నొప్పులు రావచ్చునని అధికంగా రక్తస్రావం జరిగి రక్తం గడ్డ విధానంలో లోపం సంభవిస్తుందని తెలిపారు. కారణం లేకుండా ముక్కు, దంతాలు నుంచి రక్తం కారుతుందని మల, మూత్ర విసర్జన లో కూడా రక్తం కనిపిస్తుందని కీళ్ళు నొప్పులు శరీరం వాపు నిప్పి ఉందని చెప్పారు. పిల్లలు లో ఈ విధమైన లక్షణాలు కనిపించినప్పుడు హిమోఫీలియో వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని ప్లేట్లెట్ కణ సంఖ్య, ప్లేట్లెట్ కణ ఆధారం, బ్లీడింగ్ టైం వంటి ఆరు రకాల పరీక్షలుద్వారా ఈ వ్యాధి నిర్ధారణ అవుతుందని తెలియజేశారు. ఈ వ్యాధి కి నివారణకు సంబంధించిన ఇంజక్షన్ లు గతంలో విశాఖపట్టణం లోని కేజీహెచ్ లో దొరికేవని ఇప్పుడు అనకాపల్లి జిల్లా అయిన తరువాత స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కృషి తో నేడు అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రి లో ఈ వ్యాధి కి చికిత్స కు అవసరమైన ఇంజక్షన్ లు అందుబాటులో ఉన్నాయని అలాగే ఇద్దరు వైద్యులు కూడా అందుబాటులో ఉన్నారని ఈ వ్యాధి తో బాధపడే వారికి ఈ వ్యాధి పై అవగాహన కల్పించి ఈ వైద్య సేవలను ఉపయోగించుకోవాలని సూపెరెండెంట్ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, ఆశ కార్యకర్తలు, నాయకులు తాడి రామకృష్ణ, ఆళ్ల రామచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్య పరిష్కారం చేయాలని ప్రజా దర్బార్ లో వినతి



**దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్):-** మండలం లో చింతలపూడి పంచాయతీలో శివారు మారుమూల గ్రామాలకు మంచినీటి సౌకర్యం కల్పించాలని ప్రజాదర్బార్ లో వి మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కి వినతి పత్రం సమర్పిస్తూ మదనగరువు, కోక్కల బంధం,జారురాయ్ కొత్తవలస గిరిజన గ్రామాలకు తరాల నుంచి తాతల తండ్రుల వరకు ఇప్పటికి కూడా మా గిరిచివారు గ్రామాల్లో ఉండేటటువంటి ప్రజలందరూ గడ్డలో ఉండేటటువంటి ఊట సలాం నీరు తాగుతూ మలేరియా టైఫాయిడ్, డెంగ్యూ , కలరా వ్యాధులు, వచ్చినప్పుడు అక్కడ నివసించేటటువంటి ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బి. టి. దొర మాట్లాడుతూ "పి వి టి జి " గిరిజన గ్రామాల ప్రజలకు' జలజీవన్ పథకంలో వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసి ఇంటింటికి కొళాయి ఏర్పాటు చేయాలని అక్కడ ఉండేటటువంటి ప్రజలందరూ కోరుతూ ఎమ్మెల్యే కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మామిడి చిన్నయ్య, పాంగి పెద్ద బిమన్నా,పాంగి రామన్న, మామిడి ఈశ్వరావు పాల్గొని ఎమ్మెల్యే కి వినతిపత్రం సమర్పించడం జరిగింది.

## ఇంటర్ ఫలితాల్లో బీవీకే కాలేజీ ప్రతిభ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** విశాలాక్షి నగర్ బివికె జూనియర్ కాలేజీ ఈ సంవత్సరం ఇంటర్ వొకేషనల్ కోర్సుల ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ తో మార్కులు సాధించి పదిమంది విద్యార్థులు సత్తా చూపించారు. బి వి కె సంస్థ క్రమశిక్షణ గల విద్యాసంస్థ. అనేక రకాల వొకేషనల్ కోర్సులలో శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున సేవా సంస్థ. ఈ సదర్భంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను బి వి కె విద్యాసంస్థల చైర్మన్ (Former Vice Chancellor) ప్రొఫెసర్ జి .నాగేశ్వర్ రావు, బివికె సంస్థల కార్యదర్శి వి. రామ సత్యనారాయణ గారు ,బోర్డు డైరెక్టర్స్, కళాశాల కరస్పాండెంట్ బి. లక్మి నారాయణ, ప్రిన్సిపాల్ శ్రీమతి ఆచంట. రమ, అధ్యాపక సిబంది విద్యార్థులును అభినదించి సత్కరించారు.

## గుడ్ ఫ్రైడేకు ఉన్న ప్రాముఖ్యత ఏమిటి..?



సమస్త మానవాళి చేసిన పాపాల కోసం ఆయన సిలువపై ప్రాణాలు అర్పించారు. తిరిగి మూడో రోజు సమాధి నుంచి లేచాడు. పొరుగువారిని ప్రేమించాలని వారి తప్పులను క్షమించాలంటూ తాను భూమిపై జీవించిన రోజుల్లో బోధనలు చేశారు. ఆయనే జీసస్. క్రైస్తవ మత విశ్వాసం ప్రకారం యేసుక్రీస్తు శుక్రవారం సిలువ వేయబడ్డాడు. యేసు క్రీస్తు మరణిస్తే శుభ శుక్రవారం లేదా గుడ్ ఫ్రైడే అని ఎందుకు పిలుస్తున్నాము ..? అసలు శుభం ఎలా అవుతుంది..?

మానవాళి పాపాల కోసం సిలువపై ప్రాణాలు అర్పించిన జీసస్ గుడ్ ఫ్రైడే ... శుభశుక్రవారం. చాలామంది తెలియని వారు గుడ్ ఫ్రైడే అంటే ఏదో పండగలా భావిస్తారు. ఇందుకు కారణం ఆ పదంలో గుడ్ అంటే శుభం అని ఉండటమే. వాస్తవానికి గుడ్ ఫ్రైడ్ అంటే క్రైస్తవుల ప్రకారం మానవాళి చేసిన పాపాల కోసం తన ప్రాణాలను జీసస్ సిలువపై పణంగా పెట్టాడని చెబుతారు. జీసస్‌ను సిలువపై వ్రేలాడదీసిన రోజును పవిత్ర శుక్రవారం, లేదా బ్లాక్ ఫ్రైడే అని కూడా పిలుస్తారు. యేసు ప్రభువు చనిపోయిన రోజును గుడ్ ఫ్రైడేగా పిలుస్తారు. ఈ రోజున క్రైస్తవులు ఉపవాసం ఉండి దేవున్ని తలచుకుంటారు. ప్రార్థనలో గడుపుతారు.

**వివిధ దేశాల్లో గుడ్ ఫ్రైడేకు పలు రకాల వివరణలు**

ఇదిలా ఉంటే గుడ్ ఫ్రైడే పేరు ఎక్కడి నుంచి వచ్చిందో ఎవరికీ తెలియదు. అయితే గుడ్ ఫ్రైడే అనే ఈ పేరు ఎలా వచ్చిందో అనేదానికి పలువురు పలు రకాలుగా వారి వాదనలు వినిపిస్తున్నారు. శుభ శుక్రవారంలో ఏదో మంచి ఉందని చాలా మంది భావిస్తారు. యేసు ప్రభువు సమస్త మానవాళి చేసిన పాపాలకు తన ప్రాణాలు అర్పించి పునరుత్తానం చెందాడని చెబుతారు. మరికొందరు గుడ్ అనే పదం ఇంగ్లీషులో ఏమైతే అర్థం ఇస్తుందో దాని ప్రకారంగానే హెూలీ ఫ్రైడే అని పిలుస్తారని చెప్తారు. లెంట్ కాలంలోనే గుడ్ ఫ్రైడే వస్తుంది. ఈ సమయంలో క్రైస్తవులు మాంసాహారం తీసుకోరు. గుడ్ ఫ్రైడే రోజున ఒక సారి పూర్తి స్థాయి భోజనం మరో రెండు పూట్ల ఫలహారం తీసుకుంటారు.

**పొరుగువారిని ప్రేమించి వారిని క్షమించాలి: యేసుప్రభువు**

ప్రపంచ వ్యాప్తంగా గుడ్ ఫ్రైడే రోజున ఒకొక్కరూ ఒక్కొక్క పద్ధతిని పాటిస్తారు. కొందరు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు జరిపి ప్రార్థనను ముగించేందుకు సూచనగా 33 సార్లు చర్చి గంటను మోగిస్తారు. క్రిస్మస్ వేడుకల కంటే చాలా ప్రాచీనమైనది గుడ్‌ఫ్రైడే. క్రైస్తవుల పవిత్ర గ్రంథం బైబిల్ కూడా జీసస్ పుట్టుక గురించి ఆయన పుట్టిన తేదీ గురించి ఎక్కడా ప్రస్తావించలేదు. కానీ ప్రభువును శిలువ వేయడాన్ని గురించి ప్రస్తావించింది. యూదా ఇస్కరియోత్ అనే యేసు ప్రభువు శిష్యుడు కేవలం 33 వెండి నాణేల కోసం యేసు ప్రభువుకు నమ్మక ద్రోహం చేస్తాడు. క్రీస్తు ఎక్కడున్నాడో సైన్యానికి చెప్పేస్తాడు. ఆ తర్వాత క్రీస్తును తీసుకురావడం ఆయన్ను సిలువ వేయడం సిలువపై వ్రేలాడి ఉండగా ప్రభువు చివరిగా మాట్లాడే ఏడు మాటలను క్రైస్తవులు ఈ రోజు గుర్తు తెచ్చుకుని ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. క్రీస్తు యేసు తాను భూమిపై బతికున్న రోజుల్లో ఎన్నో బోధనలు చేశారు. అందులో ముఖ్యమైనది తమ పొరుగువారిని ప్రేమించి వారి తప్పులను క్షమించాలని చెప్తారు. దీన్నే క్రైస్తవులు అనుసరిస్తారు.

-పి.వి.రామ్

## సమస్యల పరిష్కారానికి నిరసన



**తాళ్లపూడి, (విశాఖ సమాచారమ్):-** తాళ్లపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గ్రామీణ ప్రాంతాల్లో ఆయుష్మాన్ ఆరోగ్య. మందిర్లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లుగా పనిచేస్తున్న గత కొన్ని సంవత్సరాలుగా సమస్యలను ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శాంతియుతమైన నిరసన కార్యక్రమం చేపట్టారు ఆరు సంవత్సరాలుగా ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రల్లో పనిచేస్తున్న మా సమస్యను మెడికల్ ఆఫీసర్ గారికి చెప్పుకోవడానికి వచ్చామని చెప్పారు ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించాలని ఎన్హెచ్ఎం జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులతో సమానంగా 23% వేతన సవరణ జరగాలని ఆధారిత ప్రోత్సాహకాలను క్రమబద్ధీకరించాలని ఈపీఎఫ్ ను పునరుద్ధించాలని నిర్దిష్టమైన జాబ్ చార్ట్ అందించాలని ఎఫ్ఆర్ఎస్ నుండి సిహెచ్ఓ లకు మినహాయింపు ఇవ్వాలని హెచ్ఆర్ పాలసీ ఇంక్రిమెంట్ ట్రాన్సుర్ పితృత్వ సేవలు మొదలగునవి అమలు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు

## అంగన్వాడిలో 7 వ పోషణ పక్వాడా కార్యక్రమం



**రావికమతం, (విశాఖ సమాచారమ్):-** కృషి విజ్ఞాన కేంద్రం, కొండంపుడి సమన్వయకర్త డాక్టర్ ఎన్. రాజ్ కుమార్ ఆధ్వర్యంలో రావికమతం మండలం మెడివాడ లో అంగన్వాడి కేంద్రంలో 7 వ పోషణ పక్వాడా కార్యక్రమంను గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ విమల బీర, అంగన్వాడి స్టాఫ్ మంజు సహకారంతో నిర్వహించారు.ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా మేడివాడ ప్రెసిడెంట్ శివ విచ్చేశారు. విమల జీవితం లో తొలి వెయ్యి రోజుల లో తీసుకోవలసిన సంగతులను గర్భిణీ స్త్రీలకు మరియు బాలింతలకు తెలియజేశారు. కిల్కారి అప్ ను తప్పక పాటించమని సూచించారు.అనంతరం శివ మాట్లాడుతూ తల్లి తీసుకునే ఆహారం ద్వారా ఆరోగ్యకరమైన పిల్లలు పుడతారు అని చెప్పారు. మంజు ఏంతో శ్రద్ధ తీసుకొని అన్ని యాప్స్ ను తల్లి బిడ్డ క్షేమము కొరకు డౌన్లోడ్ చేయిస్తుంటారు అని ప్రెసిడెంట్ మెచ్చుకున్నారు. కార్యక్రమం అనంతరం గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహార కిట్స్ ను పంపిణీ చేసారు. సిడిపిఓ శ్రీమతి పుష్ప దేవి ఇటువంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## హాట్ బజార్స్ నిర్మాణాలు వేగంగా పూర్తి చేయండి



**జి.మాడుగుల పాడేరు, (విశాఖ సమాచారమ్):-** హాట్ బజార్స్ భవన నిర్మాణాలు వేగంగా పూర్తిచేయాలనీ ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వెంకటేశ్వరరావు, వి. ఎస్. ప్రభాకరరావులు అన్నారు. గురువారం ఐటిడిఏ సమావేశ మందిరంలో గిరిజన సహకార కార్పొరేషన్, వెలుగు మరియు గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాడేరు ఐటిడిఏ పరిధిలోని 44 హాట్ బజార్స్ మంజూరయ్యాయని చెప్పారు. సొంత భవనాలు లేని వి డి వి కే లు హాట్ బజార్స్ ని ఉపయోగించుకోవచ్చని పేర్కొన్నారు. ప్రతి మండలానికి ఒక మినీ సూపర్ బజార్ మంజూరు అయిందిని, దానికి కావాల్సిన ఐటమ్స్ జి సి సి ఇస్తుందని చెప్పారు. పి ఏం జన్ మన్ లోమంజురైన 8 విడివికే లు ఉపయోగిచుకుని అక్కడ ప్రతి రోజు తెరచి పనులు మొదలు పెట్టమని ఎపిఎం లకు ఆదేశించారు. ప్రతి ఎపిఎం లకు యం0త్రాలు కొనుగోలుకు మంజూరు అయిన దానిలో ఎంత ఖర్చుచేసారు ఇంకా ఎంత మిగిలిందని అరా తీసారు. యం0త్రాలు కొనుగోలు చేయలేని ఎపిఎం లకు త్వరగా యం0త్రాలు కొనమని ఆదేశించారు. డిఆర్ డిపో లలో ఉన్న పాత మరియు కొత్త స్టాక్ వివరాలు సంపర్పించలని జిసిసి అధికారులని ఆదేశించారు. మరమ్మత్తులో ఉన్న డి ఆర్ డి పో లు, గోడౌన్ లు, డి ఆర్ డి పో కం సూపర్ బజార్ లు జాబితా ను జిసిసి అధికారులను పంపవలసినిదిగా తెలిపారు. ఆర్థిక సంవత్సరం 25-26 లక్ష్య0లో ఎటువంటి మార్పులు ఉంటే కారణాలతో పాటు లక్ష్యాల వివరాలు పంపవలసిందిగా పేర్కొన్నారు. గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ లో ఉన్న హాట్ బజార్స్, గోకులాలు, మల్టీ పర్పస్ సెంటర్స్ మరియు రోడ్లు నిర్మాణాలు పనుల పురోగతిని తెలుసుకున్నారు. ఆలస్యంగా ఉన్న పనులు వేగవంతంగా పూర్తి చేయలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ పాడేరు మరియు అరకువ్యాలి జి. డేవిడ్ రాజు, కె.వేణుగోపాల్, జిసిసి డి ఏం పాడేరు మరియు చింతపల్లి డి.సింహాచలం, పి దేవరాజు, డి ఆర్ డిఎ పిడి వి. మురళి, వెలుగు ఎపిఎం(ఫైనాన్స్) వి. ఎస్. ప్రసాద్ 11 మండలాల డిఇ లు, ఎఇ లు, వెలుగు ఎపిఎం లు, జిసిసి బిఏం లు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా సమాచారం

## గంభీర్ బృందంలో ముగ్గురిపై వేటు

### ఇంగ్లాండ్ పర్యటనకు ముందే ప్రక్షాళన



**ఇంటర్నెట్ డెస్క్:** జూన్‌లో ఇంగ్లాండ్ పర్యటనకు టీమ్‌ఇండియా వెళ్లనుంది. దీనికి ఇంకా రెండు నెలల సమయం ఉంది. అయినా, జట్టు కోచింగ్ బృందంలో మార్పులకు శ్రీకారం చుట్టింది. అందులోభాగంగా అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్, ఫీల్డింగ్ కోచ్ టి దిలీప్, కండీషనింగ్ కోచ్ సోహమ్ దేశాయ్‌పై వేటువేస్తూ బీసీసీఐ నిర్ణయం తీసుకుంది. గత బోర్డర్ - గావస్కర్ ట్రోఫీని టీమ్‌ఇండియా 1-3 తేడాతో కోల్పోయిన సంగతి తెలిసిందే. అంతకుముందు న్యూజిలాండ్ చేతిలో స్వదేశంలోనే భారత్‌కు చుక్కెదురైంది. పేలవ ప్రదర్శనను కారణంగా చూపిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే, భారీ పరాభవాలను తట్టుకొని మరీ టీమ్‌ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీ విజేతగా నిలవడంలో గంభీర్ బృందం పాత్ర కీలకమైందే.

కానీ, ఇంగ్లాండ్‌తో టెస్టు పర్యటనకు జంబో కోచింగ్ బృందం అవసరం లేదని బీసీసీఐ భావిస్తోంది. అందుకోసమే అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్‌ను పక్కనపెట్టిందనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే జట్టుకు బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ ఉన్నాడు. బౌలింగ్ కోచ్‌గా మోర్నీ మోర్కెల్ బాధ్యతలు నిర్వర్తిస్తున్న సంగతి తెలిసిందే. ఇక టెన్ దస్కతే రూపంలో మరో అసిస్టెంట్ కోచ్ గంభీర్‌కు సాయంగా ఉన్నాడు. ఈక్రమంలోనే అభిషేక్‌ను తప్పించారు. అయితే, ఆటగాళ్ల ఫీల్డింగ్ మెరుపుల వెనక దిలీప్‌ది కీలకపాత్ర అని మాజీలే చెబుతారు. ద్రవిడ్ ప్రధాన కోచ్ పదవికి వీడ్కోలు పలికినప్పటికీ.. దిలీప్‌పై నమ్మకంతో బీసీసీఐ అతన్ని కొనసాగించింది. ఇప్పటికైతే ఇంకా వీరి స్థానాలను ఎవరితో భర్తీ చేస్తారనేది బోర్డు వెల్లడించలేదు. ఇంగ్లాండ్ పర్యటనకు ముందే కొత్త సపోర్ట్ స్టాఫ్ సిద్ధమవుతుందని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి. బోర్డర్ - గావస్కర్ ట్రోఫీ సందర్భంగా డ్రెస్సింగ్ రూమ్ విషయాలు బయటకు వెల్లడించాడంటూ ఓ యువ క్రికెటర్ వైపు అందరి వేళ్లూ వచ్చాయి. ఇప్పుడు సహాయక కోచింగ్ బృందంపై వేటు వేయడంతో అసలు ఏం జరుగుతుందనేది క్రికెట్ అభిమానుల్లో టెన్షన్ నెలకొంది. గంభీర్‌కు సన్నిహితుడిగా పేరొందిన అభిషేక్‌పైనే వేటు పడటంతో భవిష్యత్తులో ప్రధాన కోచ్‌కూ ఇబ్బందులు తప్పవనే కామెంట్లు వినిపిస్తున్నాయి.

## నన్ను ధోనీ 'షరపోవా'తో పోలుస్తాడు

### -మోహిత్ శర్మ



**ఇంటర్నెట్ డెస్క్:** దిల్లీ క్యాపిటల్స్ పేసర్ మోహిత్ శర్మ భారత జట్టులో చోటు సంపాదించలేకపోయినా.. ఐపీఎల్‌లో మాత్రం ప్రతి సీజన్‌లోనూ అదరగొట్టేస్తాడు. గత ఎడిషన్‌లో గుజరాత్ టైటాన్స్‌కు ప్రాతినిధ్యం వహించిన అతడు ఈసారి దిల్లీకి మారిపోయాడు. అంతకుముందు 2013లో చెన్నై సూపర్ కింగ్స్‌తోనే అతడు తన కెరీర్‌ను ప్రారంభించడం గమనార్హం. ఈ సందర్భంగా కెప్టెన్ ఎంఎస్ ధోనీ తో తనకున్న అనుబంధంపై మోహిత్ స్పందించాడు. బౌలింగ్ చేసేటప్పుడు స్పందించే తీరునుబట్టి ధోనీ తనకు నిక్‌నేమ్ పెట్టాడని గుర్తు చేసుకున్నాడు. టెన్నిస్ స్టార్ మరియా షరపోవాతో పోలుస్తూ.. తనను అలా పిలిచేవాడని మోహిత్ పేర్కొన్నాడు.

"నేను బౌలింగ్ చేసేటప్పుడు సౌండ్ చేసేవాడిని. అందుకు నన్ను షరపోవాతో పోలుస్తూ మాహీ భాయ్ ఆటపట్టించేవాడు. నా వాయిస్ టెన్నిస్ ప్లేయర్ల మాదిరిగా ఉండేదని అనేవాడు. దానికి బదులుగా.. 'అలా అరుస్తూ బౌలింగ్ చేయడం వల్ల కొందరు బ్యాటర్లు నేనేదో 145 - 150 కి.మీ వేగంతో బంతులేస్తానని భావిస్తారు. బంతి చాలా నెమ్మదిగా వెళ్లేది. అది నా కోణంలో ప్లస్‌గా మారేది' అని చెప్పా" అని మోహిత్ వెల్లడించాడు.

**బంతి మార్పు మంచిదే**

"ఐపీఎల్‌లో రెండో బంతి రూల్ బౌలర్లకు మంచిదే. తప్పకుండా ప్రయోజనం ఉంటుందని భావిస్తున్నా. గత మ్యాచ్‌లో 12 ఓవర్ల తర్వాత బంతి తడిచిపోయింది. దీంతో గ్రిప్ దొరకలేదు. అప్పుడు బంతి మార్పు వల్ల కర్ణ్ శర్మ స్పిన్ తిప్పగలిగాడు. గట్టిగా ఉండే బంతి తప్పకుండా ప్రభావం చూపిస్తుంది. ఇప్పుడు 15 లేదా 16వ ఓవర్ అయినాసరే మార్పు రూల్ కారణంగా బంతి ఒకేలా ఉండేందుకు ఆస్కారముంది" అని మోహిత్ వ్యాఖ్యానించాడు.

## లాలాజలం గేమ్ ఛేంజరా? నేనైతే వాడను

### మిచెల్ స్టార్క్



**ఇంటర్నెట్ డెస్క్:** రాజస్థాన్‌పై 'సూపర్' విక్టరీ సాధించడంలో దిల్లీ పేసర్ మిచెల్ స్టార్క్ కీలక పాత్ర పోషించాడు. తొలుత నాలుగు ఓవర్ల కోటాలో వికెట్ తీసి 36 పరుగులు ఇచ్చాడు. ఆఖరి ఓవర్‌లో రాజస్థాన్ విజయానికి కేవలం 9 పరుగులే అవసరం. స్టార్క్ అద్భుతంగా బంతులేసి ఒక్క బౌండరీ ఇవ్వలేదు. ఈ ఓవర్‌లో 8 పరుగులే రావడంతో మ్యాచ్ 'సూపర్' ఓవర్‌కు చేరింది. అక్కడా సత్తా చాటిన స్టార్క్ 10 పరుగులే ఇచ్చాడు. దీంతో దిల్లీ నాలుగు బంతుల్లోనే విజయం సాధించింది. ఈ క్రమంలో 'ఉమ్మి' కీలక పాత్ర పోషించిందనే వాదనను మిచెల్ స్టార్క్ కొట్టిపడేశాడు. తాను అసలు సెలీవాను (లాలాజలం) వాడేది ఉండదని.. చెమటను ఎక్కువగా బంతికి పూసేందుకు ప్రయత్నిస్తానని వెల్లడించాడు. కరోనా కారణంగా ఐదేళ్ల కిందట బీసీసీఐ ఐపీఎల్‌లో నిషేధం విధించింది. ఇప్పుడు మళ్లీ ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే.

"నేను ఉమ్మి వాడను. దీనివల్ల ఏదో ప్రయోజనం ఉంటుందని అనుకోవడం లేదు. అసలు ఉమ్మికి, చెమటకు పెద్ద తేడా ఏముండదు. అది ఎర్ర బంతిపై ప్రభావం చూపిస్తుందేమో కానీ.. తెల్ల బంతిపై కాదు. కీలకమైన మ్యాచ్‌లో విజయం సాధించడం ఆనందంగా ఉంది. పక్కా ప్రణాళికతోనే బరిలోకి దిగా. నేను ఎలా అమలుచేయాలని అనుకుంటానో అదే చేస్తా. ఇప్పటివరకు నేను ఏం చేశాననేది అందరికీ తెలుసు. సూపర్ ఓవర్‌కు వెళ్లడం భలేగా ఉంది. అయితే, నో బాల్ వేసినా వెంటనే పుంజుకొన్నాం. రనౌట్ల రూపంలో రెండు వికెట్లు దక్కాయి. మా బ్యాటర్లు అలవోకగా బాదేశారు" అని స్టార్క్ తెలిపాడు.

## దిల్లీ 'సూపర్'కే సూపర్

### పంజాబ్‌ను వెనక్కినెట్టి సరికొత్త ఘనత



**ఇంటర్నెట్ డెస్క్:** ఐపీఎల్‌లో దిల్లీ క్యాపిటల్స్ మరో ఘనతను సాధించింది. రాజస్థాన్‌తో మ్యాచ్‌లో దిల్లీ బ్యాటర్లు, బౌలర్లు సమష్టిగా రాణించి విజయం సాధించారు. ఐపీఎల్ చరిత్రలో ఇప్పటివరకు 15 'సూపర్' ఓవర్లు జరిగాయి. దిల్లీ క్యాపిటల్స్ మాత్రమే ఐదు మ్యాచుల్లో సూపర్ ఓవర్‌తోనే ఫలితం రాబట్టాయి. ఇందులో నాలుగు మ్యాచ్‌లను దిల్లీ విజయం సాధించడం విశేషం. ఇలా సూపర్ ఓవర్‌తో ఎక్కువ విజయాలు నమోదు చేసిన తొలి జట్టుగా దిల్లీ ఘనత సాధించింది. ఈ జాబితాలో పంజాబ్ కింగ్స్ (3 మ్యాచులు)ను దిల్లీ అధిగమించింది. పంజాబ్ నాలుగు మ్యాచుల్లో సూపర్ ఓవర్‌ను ఆడాల్సివచ్చింది.

**అతడు రెండు ఓవర్ల యార్కర్లు వేస్తే గెలవకుండా ఉంటామా?: అక్షర్**

"ముగింపు ఇలా ఉండటం చాలా బాగుంది. మా ఆరంభం, పవర్ ప్లే చూస్తే ఇంతటి స్కోరు చేస్తామని అనుకోలేదు. తొలి స్ట్రాటజిక్ టైమౌట్ సమయంలో ఎక్కువగా బ్యాటింగ్ గురించే మాట్లాడుకున్నాం. బ్యాటింగ్ చేయడానికి పిచ్ కష్టంగా ఉందనేది వారి మాట. కొత్త బ్యాటర్‌కు కష్టమేనని అర్థమైంది. అయితే, మెరుగైన స్కోరు సాధించి పెట్టగలిగాం. కానీ, మేం బౌలింగ్ వేసేటప్పుడు అసలైన పోరు ఉంటుందని భావించాం. అందుకుతగినట్టుగానే రాజస్థాన్ దూకుడుగా ఆడింది. ఒకటీ, రెండు వికెట్లు పడగానే మాపై ఉన్న ఒత్తిడి తగ్గింది. వ్యక్తిగతంగా నేనూ బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో రాణించగలిగా. మా జట్టులో ఓ అద్భుతమైన బౌలర్ ఉన్నాడు. అతడు (స్టార్క్‌ను ఉద్దేశించి) 12 యార్కర్లు వేస్తే మా జట్టు గెలవకుండా ఉండగలదా? అందుకే, అతడు దిగ్గజంగా మారాడు" అని దిల్లీ కెప్టెన్ అక్షర్ పటేల్ వ్యాఖ్యానించాడు.

## రాష్ట్రంలో తాగునీటి సమస్య లేకుండా చూడండి

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్



**జి.మాడుగుల, (విశాఖ సమాచారమ్):-** ప్రస్తుత వేసవిలో రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలక్టర్లను ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి తాగునీటి సరఫరాకు సంబంధించిన వేసవి కార్యాచరణ ప్రణాళిక, స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర, ఉచిత ఇసుక సరఫరా, సోలార్ ప్రాజెక్టులకు భూసేకరణ, సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు, నియోజకవర్గాలలో ఎంఎస్ఎమ్ఈ పార్కు ల ఏర్పాటు, తదితర అంశాలపై జిల్లా కలక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా తాగునీటికి ఇబ్బంది లేకుండా అవసరమైన వేసవి కార్యాచరణ ప్రణాళికను పటిష్టంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వేడి వాతావరణ పరిస్థితులు, వేడి గాలులు వీచే అవకాశం ఉన్నందున ఆ పరిస్థితులను అధికమించేందుకు కార్యాచరణ ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలన్నారు. తాత్కాలిక నీటి సరఫరా వ్యవస్థల పునరుద్ధరణ, మరమ్మత్తులు, తాగునీటి చెరువులను నీటితో నింపడం, చేతి పంపులకు మరమ్మత్తులు నిర్వహించడం ద్వారా తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆదేశించారు.

తాగునీటిని పొదుపుగా వినియోగించుకోవాల్సిన ఆవశ్యకతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని చెప్పారు. నీటి కాలుష్యం వల్ల వ్యాధులు ప్రభల కుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలక్టర్లను సిఎస్ ఆదేశించారు.

అనంతరం స్వర్ణాంధ్ర,స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలపై ఆయన సమీక్షిస్తూ ప్రతినెలా స్వచ్ఛాంధ్ర దినోత్సవాన్ని సక్రమంగా నిర్వహించడం ద్వారా కార్యాలయాలు,పరిసరాలన్నిటినీ పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని, ముఖ్యంగా వివిధ ఎలక్ట్రానిక్ వస్తువుల వ్యర్థాల(ఇ-వేస్ట్)సక్రమ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని దీనిపై ప్రజల్లో తగిన అవగాహన కల్పించాలని సూచించారు. ఈ-వ్యర్థాలను ఎక్కడిపడితే అక్కడ పారవేయడం వల్ల కలిగే నష్టాలపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు పోస్టర్లు, కరపత్రాలు, ప్రకటనలు, సోషల్ మీడియా ద్వారా ప్రసారం చేసి ప్రజలకు అవగాహన కలిగించాలనిఆదేశించారు.

ఈవీడియో సమావేశంలో జిఏడి ముఖ్య కార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనా, ఎండి ఎపిఐఐసి, పరిశ్రమల శాఖ డైరెక్టర్ అభిషిక్త్ కిషోర్,స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండి అనిల్ కుమార్ రెడ్డి పాల్గొనగా, జిల్లా నుండి జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్, జేసి డా. అభిషేక్ గౌడ, డిపిఓ, లవ రాజు, ఆర్ డబ్ల్యు ఎస్ ఇఇ జవహర్ కుమార్, డ్వామా పిడి విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ శోభాయాత్రకు సహకరించండి

### జీవీఎంసీని కోరిన హిందూ సంస్థలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):-** ఈనెల 26వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు సుంకర మెట్టు సత్యనారాయణ స్వామి దేవాలయం జంక్షన్ నుండి కొత్తూరు జంక్షన్ వద్ద హనుమాన్ దేవాలయం వరకు వేల సంఖ్యలో హిందువులు జైశ్రీరామ్ అనే నామస్మరణతో అనకాపల్లి జిల్లా నలుమూలల నుంచి హనుమాన్ శోభాయాత్ర లో పాల్గొని ఆరు గంటలకి శారదా నది వద్ద గల వినాయక ఘాట్ వద్ద నుంచి హనుమాన్ హారతితో ఈ కార్యక్రమం ముగుస్తుందని హిందూ సంస్థల ప్రతినిధులు తెలిపారు. నాలుగు రోడ్ల జంక్షన్ (నెహ్రూ చౌక్) దగ్గర నుంచి శారదా నది వద్ద ఉన్న వినాయక ఘాట్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని చక్కగా బ్లీచింగ్ తో ఆ ప్రాంతాలన్నీ ఎంతో శుభ్రంగా ఉండాలని అతి ముఖ్యంగా వినాయక ఘాట్ పూర్తిగా శుభ్రం చేయాలని శారదా నది ఒడ్డు ప్రాంతంలో ఆ చివర నుంచి ఈ చివరి వరకు నదిలో మట్టిని చెత్తను తొలగించి ఆ ప్రాంతమంతా మూడు అడుగుల లోపు ఎంతో ప్రశాంతంగా నీరు కనపడే విధముగా ఏర్పాటు చేయాలని శారదా నది వద్ద వినాయక ఘాట్ ప్రాంతాలను శుభ్రం చేసి హనుమాన్ హారతికి వేల సంఖ్యలో భక్తులు వచ్చి పాల్గొనే విధంగా ఏర్పాట్లు చూడాలని విశ్వహిందూ పరిషత్ రాష్ట్రీయ స్వయంసేవక్, వినాయక ఉత్సవ నిమజ్జనోత్సవ కమిటీ, మరియు బజరంగ్ దళ్ హిందూ సంస్థల ప్రతినిధులు కోరారు. అనకాపల్లి జోనల్ కమిషనర్ తరుపున జీవీఎంసీ సూపరింటెంట్ కూండ్రపు. రమణకి హిందూ సంస్థలు ఆడారి కుమారస్వామి మాడుగ్రి. జెపి కొండలరావు మరియు హనుమాన్ శోభాయాత్ర ప్రతినిధులు వినతి పత్రాన్ని అందజేయడం జరిగినది.. ఈ కార్యక్రమంలో హిందూ సంస్థల నేతలు పూజ్యం నాగబాబు అంతర్వేది బాబు ఆడారి రాజు కరణం నూకు నాయుడుకర్రీ లీలా నాయుడు, రేబాక మధుపి. నాగేశ్వరావు కర్రీ భరత్ కొణతాల హరినాథ్ బాబు పెంటకోట వరప్రసాద్ పి సోమశేఖర్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో సూది లేని ఇంజెక్షన్!



త్వరలోనే సూదిలేని ఇంజెక్షన్ ను అందుబాటులోకి తీసుకొస్తామని 'ఇంటెగ్రి మెడికల్' సంస్థ ప్రకటించింది. "ఎన్-ఫిస్' పేరిట సూది రహిత ఇంజెక్షన్లను అందుబాటులోకి తీసుకొచ్చాం. ఈ పరికరం మందును అధిక వేగంతో చర్మం పై ఉండే రంధ్రాల్లోకి జొప్పిస్తుంది. దాంతో ఎలాంటి నొప్పి లేకుండా కండరాల్లోకి ఔషధం వెళ్తుంది. దీనిని దేశంలో వెయ్యి మంది వైద్యులు ప్రయోగాత్మకంగా వినియోగిస్తున్నారు" అని ఇంటెగ్రి మెడికల్ సంస్థ తెలిపింది.

## ఈ తాబేలు ప్రయాణం..

### ఒడిశా టు ముంబై వయా శ్రీలంక



ముంబై : ఓ తాబేలుకు సంబందించిన ఓ వార్త నెట్టింట హల్‌చల్ చేస్తోంది. ఓ ఆడ ఆలివ్ రిడ్లే తాబేలు ఒడిశా తీరం నుంచి శ్రీలంక, కేరళ సముద్ర మార్గంలో మహారాష్ట్రకు చేరింది. మొత్తం 4500 కిలోమీటర్లు ప్రయాణం చేసి ముంబైలోని గుహగర్ బీచ్ లో 125 గుడ్ల పై పొదుగుతోంది. ఈ విషయాన్ని మహారాష్ట్రకు చెందిన అటవీశాఖ అధికారులు వెల్లడించారు. ఈ తాబేలుకు గుర్తింపు సంఖ్యగా 03233 నంబరును కేటాయించినట్లు పేర్కొన్నారు.

అయితే.. ఆడ ఆలివ్ రిడ్లీ తాబేలు తూర్పు, పశ్చిమ తీరాలలో సంతానోత్పత్తి కోసం వేర్వేరు ప్రదేశాలలో తమ గూళ్ళను నిర్మించుకుంటాయి. ఆలివ్ రిడ్లీ తాబేళ్లు డిసెంబర్ నుంచి మార్చి వరకు అనేక బీచ్‌లలో గూడు కట్టుకుంటాయి. కానీ.. ఈ తాబేలు ఒకేసారి రెండు వేర్వేరు బీచ్‌లలో గూడు కట్టుకుని వాటి మధ్య ప్రయాణించడంతో శాస్త్రవేత్తలకు ఆశ్చర్యాన్ని కలిగించింది. మొదటగా అది ఒడిశా బీచ్‌లో గూడు కట్టింది. అనంతరం మహారాష్ట్ర బీచ్‌లో గూడు కట్టింది. ఆ తాబేలు ఒడిశా నుంచి శ్రీలంకకు, అక్కడి నుంచి మహారాష్ట్రలోని రత్నగిరికి ప్రయాణించి ఉండవచ్చని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

**మొదటిసారి చూశాను..**

వైల్డ్ లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ.. తాబేళ్లు తూర్పు తీరం నుంచి పశ్చిమ తీరానికి వస్తాయని నేను ఎప్పుడూ అనుకోలేదు. ఇది అరుదైన సంఘటనగా భావిస్తున్నాను. ఈ జాతిలో అలాంటి వలస సాధ్యమని మాకు తెలియదని తెలిపారు. ఆ తాబేలు శ్రీలంక చుట్టూ 4500 కి.మీ. దూరం ప్రయాణించింది. బహుశా రామేశ్వరం ద్వీపాన్ని తమిళనాడు ప్రధాన భూభాగానికి అనుసంధానించే పంబన్ కారిడార్ ద్వారా అది ప్రత్యామ్నాయ చిన్న మార్గాన్ని తీసుకుని ఉండవచ్చని ఆయన భావించారు.

### బివికె కళాశాల విద్యార్థి మయూఖ్‌పై

## ప్రశంసల జల్లు కురిపించిన హోం మంత్రి





**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):-** భారతీయ విద్యా కేంద్రంలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్న భాగవతుల ఆరుద్ర మయూఖ్ పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ప్రశంసలు జల్లు కురిపించారు. వీఎంఆర్డీఏ చిల్డ్రన్స్ ఎరినాలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళల రక్షణకు కలిసికట్టుగా అనే కార్యక్రమంలో నిశ్శబ్దం హింసను ప్రేరేపిస్తుందా అనే అంశంపై ఆరుద్రమయుఖ్ ప్రసంగించారు. ప్రస్తుత సమాజంలో యువత తీరుని ఎండగడుతూ, సమకాలీన అంశాలతో చరిత్రను అనుసంధానం చేసి ప్రసంగించిన తీరు సభికులను ఎంతగానో ఆకట్టుకుంది. కార్యక్రమం ముగిశాక తిరిగి వెళుతున్న సందర్భంలో మయూఖ్ ను హోంమంత్రి ప్రత్యేకంగా పిలిచి అద్భుత ప్రసంగంతో అందరినీ ఆకట్టుకున్నావని, మీలాంటి యువత రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు. విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత భాగ్చి కూడా మయూఖ్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా తనకు ఈ అవకాశాన్ని కల్పించిన ఆరిలోవ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేశ్వరరావుకు, కళాశాల ప్రిన్సిపల్ పి రత్న శేఖర్ కు మయూఖ్ కృతజ్ఞతలు తెలిపారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press
Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123, vspnews4@gmail.com